సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 42
పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | ఆదివారం 08 ఫిబ్రవరి 2026

Published from Hyderabad, Vijayawada.

## అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామి

- పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా భారత్
- మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు
- కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు



కౌలాలంపూర్, ఫిబ్రవరి 7(సాక్ష్యం): మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారం నాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ

మిగతా 3 లో..



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**జగిత్యాల ప్రచారంలో ఉత్తమ్ ధీమా**

జగిత్యాల,ఫిబ్రవరి7సాక్ష్యం): త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా

మిగతా 2 లో..



## ఈఎన్‌సిగా రమేశ్ బాబు నియామకం

హైదరాబాద్,ఫిబ్రవరి7సాక్ష్యం): ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్సీని నియమించింది. గత నెలలో పదవీ విరమణ పొందిన అంజద్ హుస్సేన్ స్థానంలో

మిగతా 2 లో..



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**

రాయపూర్,ఫిబ్రవరి 7(సాక్ష్యం): మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు

మిగతా 2 లో..



# వారిది దగా చరిత్ర

- మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే
- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం.. ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారాబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

హైదరాబాద్,ఫిబ్రవరి 7(సాక్ష్యం): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే

మిగతా 2 లో..

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలుముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు
- మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు
- కీలక పత్రాలు, కంప్యూటర్లు అగ్నికి ఆహుతి
- సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 7(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా

మిగతా 3 లో..

## ప్రమాదంపై అనుమానాలున్నాయి

**ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కేటీఆర్**

హైదరాబాద్,ఫిబ్రవరి 7(సాక్ష్యం): హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం

మిగతా 3 లో..



## గోదావరి జలాలపై పేచీ లేదు

**ఎన్నికల ప్రచారంలో సీఎం ఫడ్నవీస్**

మంచిర్యాల,ఫిబ్రవరి7సాక్ష్యం): గోదావరి జలాల విషయంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఎలాంటి గొడవలు లేవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ లో

మిగతా 3 లో..

**పోచారం కాంగ్రెస్‌లోకి**

# ఎందుకెళ్లారు?

**ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే**

గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం

అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస

బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ విమర్శలు



కామారెడ్డి,ఫిబ్రవరి7సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి

మిగతా 2 లో..

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

- కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు?
- రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి7సాక్ష్యం): మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో

మిగతా 3 లో..

## ఆధిపత్య పోరు కావాలా.. అభివృద్ధి కావాలా?

తూప్రాన్‌లో నేతల గొడవలతో అభివృద్ధి వెనక్కి

**మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు**



గజ్వేల్,ఫిబ్రవరి7సాక్ష్యం): తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారని మండి పడ్డారు. మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా? ఆలోచించండని

మిగతా 3 లో..

సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
ఆదివారం 08 ఫిబ్రవరి 2026



# సంపాదకీయం

## విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనాపరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. ’75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

సంగారెడ్డి,ఫిబ్రవరి7సాక్ష్యం): ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మౌనిక(36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరంతా బౌరంపేట సింహపురి కాలనీవాసులుగా గుర్తించారు. వాహనదారులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను పటాన్ చెరులోని ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# వారిది దగా చరిత్ర

మొదటిపేజీ తరువాయి..

’కూలేశ్వరం’గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే




బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య ’చీకటి ఒప్పందాలు’ ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ ’పాపాల భైరవుడి’ చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు.

పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కూడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

### పోచారం కాంగ్రెస్‌లోకి

# ఎందుకెళ్లారు?

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు.42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మీ, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిండని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేదని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి కప్పుకున్న బీజేపీ ముసుగును తొలగించి చూడాలని, ఆయన లోపల ఉన్న బీజేపీ నాయకుడిని గుర్తించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఃగా, జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కాః-దంగ్ః్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావాసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## ఈఎన్‌సిగా రమేశ్ బాబు నియామకం

మొదటిపేజీ తరువాయి..

ఓలేటి వెంకట రమేశ్ బాబును నియమించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ నియమాకంపై ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకట రమేశ్‌బాబుకు ఈఎన్‌సీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన సూర్యాపేట, ఖమ్మం జిల్లాల చీఫ్ ఇంజనీర్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇరిగేషన్‌లో ఈఎన్సీ(జనరల్) స్థానం అత్యంత కీలకం. గతంలో ఈ శాఖను 19 టెరిటో రియల్స్‌గా విభజించగా మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులన్నీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి ఆయా చీఫ్ ఇంజినీర్లకే బాధ్యతలను అప్పగించింది. అన్ని విభాగాలపై పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఈఎన్సీకే కట్టబెట్టింది. ఇరిగేషన్ శాఖ, డ్యామ్ సేఫ్టీకి సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీల్లోనూ ఈఎన్సీకే పూర్తి అధికారాలున్నాయి. ఇప్పటివరకు ఈఎన్సీగా పనిచేసిన అంజద్ హుస్సేన్ జనవరి 31న విరమణ పొందారు. సాధారణంగా కీలకమైన స్థానం ఖాళీ అవుతుంటే ముందుగానే తాత్కాలికంగానైనా ఇన్‌చార్జిని నియమించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజులైనా భర్తీ చేయకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అయితే ఈఎన్సీ జనరల్ స్థానం భర్తీ కాకపోవడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మధ్య పేచీనే కారణమనే చర్చ జోరుగా వినిపిస్తున్నది.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లాలో మంత్రి ఉత్తమ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు నామమాత్రపు నిధులే వచ్చాయని అన్నారు. 2014 రాష్ట్ర విభజన హామీల నిధులు ఇప్పటివరకు రాలేదని.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తోందని ÷ర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో సానుకూల వాతావరణం ఉందన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేయడానికి మునుముందు వేల కోట్లతో ప్రతిపాదనలు చేయబోతున్నామని తెలిపారు. రాను రాను తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల్లో నివసించడానికి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలను అభివృద్ధి చేయడానికి బ్జడెట్?లో వేలకోట్లతో ప్రతిపాదనలు పెట్టి రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు.



## గోదావరి జలాలపై పేచీ లేదు

మొదటిపేజీ తరువాయి..

జరిగిన సభలో పాల్గొన్న ఫడ్నవీస్.. గోదావరి జలాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. మేం నీళ్లు ఇవ్వడం వల్లే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది. మాకు నష్టం జరిగినా నీళు ఇస్తున్నామన్నారు. అందరూ బాగుండాలనే సంకల్పంతో బీజేపీ ముందుకు సాగుతోంది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ప్రధానిమోదీ పాలనలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం నేరుగా నిధులు మంజూరు చేస్తోందన్నారు ఫడ్నవీస్. స్మార్ట్, అమృత్ పథకాలతో పట్టణాలను అభివృద్ధి చేస్తోందన్నారు.పట్టణాల్లో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రధాని అధికంగా నిధులు ఇస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు మహారాష్ట్ర సీఎం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉంది.. ఇప్పుడు అప్పుల పాలయ్యింది.. బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ లు తెలంగాణను అప్పుల పాలు చేశాయన్నారు. పైసా లేకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసి అవినీతిపాలనతో అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ఎన్నో కలలతో ఏర్పాటైన తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India** – A Government of India Undertaking

**సదాశివనగర్ బ్రాంచ్**
సదాశివనగర్ మండల్, జిల్లా
కామారెడ్డి, తెలంగాణ-503145

సాధారణ ప్రజలందరికీ దీని ద్వారా తెలియజేయడమేమనగా, శ్రీ గౌరీ స్వామి అనే యజమానిచే బ్యాంకులో డిపాజిట్ చేయబడిన క్రింది ఆస్తి డాక్యుమెంట్ నం. 2925 ఆఫ్ 2022, తేది: 08-04-2022 నమోదు చేయబడిన సేల్ డీడ్ పోగొట్టబడింది/కనిపించడం లేదు. ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు దానిని కనుగొని, సదరు అమ్మకపు దస్తావేజు మరియు నిర్మాణ ఒప్పంద పత్రం తమ స్వాధీనంలో/అదుపులో ఉంచుకున్నట్లయితే, దయచేసి దానిని క్రింద సంతకందారుకు తిరిగి ఇవ్వగలరు. అదేవిధంగా, సదరు ఆస్తిపై లేదా దానిలోని ఏదేని భాగంపై ఏదైనా హక్కు, యాజమాన్యం లేదా ప్రయోజనం కలిగి ఉన్న లేదా కలిగి ఉన్నట్లుగా చెప్పుకుంటున్న ఏ వ్యక్తి లేదా వ్యక్తులైనా, ఈ తేదీ నుండి 15 రోజులలోపు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సదాశివనగర్ శాఖలో సదాశివనగర్ - కామారెడ్డి 503145 చిరునామాలోని క్రింద సంతకందారుకి వ్రాతపూర్వకంగా తెలియజేయవలసిందిగా దీని ద్వారా కోరడమైనది, అలా చేయని పక్షంలో, అటువంటి క్లెయిమ్ ఏదైనా ఉంటే, అది వదులుకున్నట్లుగా పరిగణించబడుతుంది.

**ఆస్తి వివరాలు షెడ్యూల్ -ఎ:** ఓపెన్ ప్లాట్ నెం. 49/3లో నిర్మించిన, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులను కలిగి ఉన్న, పాక్షికంగా పూర్తి చేయబడిన ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, ఇది సర్వే నెం. 810లో, జి.పి.ఎల్.పి. నెం. 57/1993 ప్రకారం కొలతలు ఉత్తరం నుండి దక్షిణం వరకు: 33'.0'' అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు: 60'0'' అడుగులు, మరియు దీని మొత్తం విస్తీర్ణం 1980.0 చదరపు అడుగులు, 220.0 చదరపు గజాలు, ఇది 183.9 చదరపు మీటర్లకు సమానం, ఇందులో ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 1370.13 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా: 1370.13 చదరపు అడుగులు, దీని సరిహద్దులు: తూర్పు: 33.0 అడుగుల వెడల్పు గల రహదారి, దక్షిణం: పొరుగువారి ఖాళీ స్థలం, పడమర: పొరుగువారి ఖాళీ స్థలం, ఉత్తరం: పొరుగువారి ఖాళీ స్థలం

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**హిందుజ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** / HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ కార్యాలయం: "#167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015

**అనుబంధం IV — స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)**

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / గ్యారంటర్(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింద పేర్కొన్న డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు.
రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని నిబంధన 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీత(లు) / గ్యారెంటర్(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా HHFL ఛార్జీకి లోబడి ఉంటుంది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/గ్యారంటర్/LAN నం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|
| 1. శ్రీ వడ్డేపల్లి నరేష్ కుమార్, తండ్రి కాంతారావు, ఇం.నం.1-10-169, అంబేద్కర్ నగర్, సూర్యాపేట అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా - 508213. .....రుణగ్రహీత 2. శ్రీమతి వడ్డేపల్లి కృష్ణ కుమారి భర్త నరేష్ కుమార్, ఇం.నం.1-10-169, అంబేద్కర్ నగర్, సూర్యాపేట అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా - 508213 .....సహ-రుణగ్రహీత ఇంకా: శ్రీ వడ్డేపల్లి నరేష్ కుమార్ & శ్రీమతి. వడ్డేపల్లి కృష్ణ కుమారి, ఇంటి నంబర్ 1-10- సేనానగర్ ఇంటీరియర్ రెసిడెన్సీ సూర్యాపేట్, సూర్యాపేట అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా - 508213. Loan Account Nos.AP/HDB/SRPT/A000000045 | 18.11.2025 రూ.6,52,294/- (రూపాయలు ఆరు లక్షల యాభై రెండు వేల రెండు వందల తొంభై నాలుగు మాత్రమే) | 04-02-2026 |
| ప్రాపర్టీ వివరణ: తెలంగాణ, సూర్యాపేట జిల్లా, సూర్యాపేట మున్సిపాలిటీ, సూర్యాపేట రెవెన్యూ గ్రామంలో ఉన్న, ఇంటి నంబర్ 1-10173 గల ఇల్లు, సర్వే నంబర్‌లో భాగంగా 114.80 చదరపు గజాలు లేదా 95.98 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది (ఆర్‌సిసి పైకప్పు) 718.58. సరిహద్దులు: తూర్పు: మీసాల యశోబు ఇల్లు, పడమర: కొప్పుల భద్రమ్మ ఇల్లు, ఉత్తరం: 20 అడుగుల రహదారి, దక్షిణం: వాస భాను మూర్తి ఇల్లు. | | |

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/గ్యారంటర్/LAN నం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|
| 1. శ్రీమతి లక్ష్మీ నీలం, భర్త రంగయ్య నీలం, ఇంటి నం.532, ఇందిరమ్మ కాలనీ, ఖమ్మం, తెలంగాణ, ఇండియా - 507003 .....రుణగ్రహీత 2. శ్రీ రంగయ్య నీలం తండ్రి వెంకటయ్య, ఇంటి నం 532, ఇందిరమ్మ కాలనీ, ఖమ్మం, తెలంగాణ, ఇండియా - 507003 .....సహ-రుణగ్రహీత ఇంకా: శ్రీమతి. లక్ష్మీ నీలం & శ్రీ రంగయ్య నీలం, ఇం.నెం 4-59, శాంతినగర్ మెయిన్ రోడ్, రూరల్, కోదాడ్, తెలంగాణ, ఇండియా -508206. Loan Account Nos. AP/WGL/KMAM/A000000298 | 18.11.2025 రూ.5,61,983/- (రూపాయలు ఐదు లక్షల అరవై ఒక వేల తొమ్మిది వందల ఎనభై మూడు మాత్రమే) | 04-02-2026 |
| ప్రాపర్టీ వివరణ: నల్గొండ జిల్లా, కోదాడ మండలం, శాంతి నగర్ గ్రామం, అనంతగిరి రెవెన్యూ సర్వే నెం. 474లో ఉన్న, 180.00 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన 4-59 నంబరు గల ఇంటి యొక్క యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. కృష్ణ ఇల్లు, దక్షిణం: జి.పి. రోడ్డు, తూర్పు: ఎన్. సూరయ్య ఇల్లు, పశ్చిమం: ఎన్. నాగ భద్రం ఇల్లు. | | |

ప్రదేశం: తెలంగాణ
తేదీ: 07-02-2026
సం/- అధీకృత అధికారి, హిందుజ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఃూగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు. . ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల




సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ఎ÷-లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

## ప్రమాదంపై అనుమానాలున్నాయి

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

## ఆధిపత్య పోరు కావాలా.. అభివృద్ధి కావాలా?

మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. తూప్రాన్ అభివృద్ధిని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు.ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్లు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవని.. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు అని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ కేసీఆర్ వచ్చాక ప్రతి ఇంటికి నల్లా పెట్టి ఆడబిడ్డలకు నీటి కష్టాలను తీర్చారని తెలిపారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది, ఆర్డీవో ఆఫీస్ తెచ్చింది, ఫోర్ లైన్ రోడ్లు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనియ్యాలంటే నీళ్లు మోపిస్తారని భయపడేవాళ్లు.. కానీ ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనియ్యాలన్నట్టు పరిస్థితి మారిందని అన్నారు.

## అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామి

మొదటిపేజీ తరువాయి..

సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్‌ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను



ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

**Can Fin Homes Ltd** (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS – Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్ : 3-11-114, ప్లాట్ నెం-2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్బీ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500074, Phone No-040 49501072. Mob:7625079163. Email:lbnagar@canfinhomes.com. CIN No. L85110KA1987PLC00869.

**డిమాండ్ నోటీస్**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002
(సర్ఫేసీ చట్టం, రూల్ 3(1)తో చదువబడు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్)) కింద

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టం సెక్షన్ 13(12), రూల్ 3తో చదుబడు ప్రకారం ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ / డిమాండ్ నోటీసు తేదీ |
|---|---|---|---|---|
| 1 | 1.శ్రీ.సీల సూరి బాబు, (రుణగ్రహీత) S/o. ఎస్ నంది హెచ్. నెం.4-20/2, నర్సింహ నగర్, రేషన్ షాప్ దగ్గర, మల్లాపూర్, ఉప్పల్, రంగారెడ్డి, తెలంగాణ-500076 2.శ్రీమతి సీల కల్పన, (సహ-రుణగ్రహీత) W/o. సీల సూరి బాబు హెచ్. నెం.4-20/2, నర్సింహ నగర్, రేషన్ షాప్ దగ్గర, మల్లాపూర్, ఉప్పల్, రంగారెడ్డి, తెలంగాణ-500076 | రూ.: 32,87,688/- (ముప్పై రెండు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, కాప్రా సర్కిల్, జిహెచ్ఎంసి పరిధిలోని మల్లాపూర్ గ్రామంలోని నరసింహ నగర్ కాలనీలో, సర్వే నెం. 177/1 మరియు 179లో ఉన్న ప్లాట్ నెం.3లో, మున్సిపల్ డోర్ నెం. 3-4-40/1/301 గల అంజనా టవర్స్ యొక్క మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం.301, దాని సాధారణ ప్రాంతాలతో సహా 800 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం, అలాగే 28.73 చదరపు గజాల (862 చదరపు గజాలలో) అవిభక్త భూమి వాటాతో కూడిన నివాస ఫ్లాట్ యొక్క యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.302; దక్షిణం: ఓపెన్ టు స్కై; తూర్పు: కారిడార్; పడమర: ఓపెన్ టు స్కై. భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్రీతమ్ సింగ్‌కు చెందిన భూమి; దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల రహదారి; తూర్పు: ప్లాట్ నెం.4; పడమర: ప్లాట్ నెం.2. | 30-04-2024 / 05-02-2026 |

*పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేది: 06-02-2026, ప్రదేశం: (ఎల్.బి. నగర్) హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

**Can Fin Homes Ltd** (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS – Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్ : 3-11-114, ప్లాట్ నెం-2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్బీ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500074, Phone No-040 49501072, Mob:7625079163, Email:lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC00869

**డిమాండ్ నోటీస్**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002
(సర్ఫేసీ చట్టం, రూల్ 3(1)తో చదువబడు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్)) కింద

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టం సెక్షన్ 13(12), రూల్ 3తో చదుబడు ప్రకారం ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ / డిమాండ్ నోటీసు తేదీ |
|---|---|---|---|---|
| 1 | 1. రుణగ్రహీత: శ్రీ తిరుమల సతీష్ కుమార్, తండ్రి టి కృష్ణారెడ్డి, ఫ్లాట్ నెం-202, 2వ అంతస్తు, లక్ష్మి కళ్యాణ్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం-2, లేన్ నెం-7, తార్నాక, హైదరాబాద్, తెలంగాణ - 500017. 2. సహ-రుణగ్రహీత: శ్రీమతి కోట్ల శ్వేత, D/o. కె వెంకట్ రెడ్డి, ఫ్లాట్ నెం-202, 2వ అంతస్తు, లక్ష్మి కళ్యాణ్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం-2, లేన్ నెం-7, తార్నాక, హైదరాబాద్, తెలంగాణ - 500017. | రూ.45,18,460/- (రూపాయలు నలభై ఐదు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల అరవై మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, ఎస్.ఆర్.ఓ నారపల్లి పరిధిలో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం గ్రామం మరియు మున్సిపాలిటీలోని సర్వే నెం. 21/EE మరియు 22/EE లలో నిర్మించబడిన, మొత్తం 1187.55 చదరపు గజాల విస్తీర్ణంలో గల "గ్రీన్ టెర్రస్" భవనంలోని, మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 1553 చదరపు అడుగులు, ఇందులో ఉమ్మడి ప్రాంతాలు మరియు కార్ పార్కింగ్ స్థలం మరియు దీనితో పాటు 61.89 చదరపు గజాలు లేదా 51.74 చదరపు మీటర్ల అవిభక్త భూమి వాటా కలిగి ఉన్న సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.103 యొక్క యావత్తు. భూమి యొక్క సరిహద్దులు: తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30 అడుగుల వెడల్పు గల రహదారి మరియు యజమానుల భూమి, ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.103 యొక్క సరిహద్దులు: తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం.102, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై. | 29/01/2026 / డిమాండ్ నోటీసు తేదీ 02/02/2026 |
| 2 | 1. రుణగ్రహీత: శ్రీమతి రహీమా, భర్త సయ్యద్ సాజిద్, ఫ్లాట్ నెం-డి4, శ్రీ సాయి రాజ్ అపార్ట్‌మెంట్స్, లాల్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500015 2. సహ-రుణగ్రహీత: శ్రీమతి హలీమా బీబీ, భర్త షేక్ ఉస్మాన్, ఫ్లాట్ నెం-డి4, శ్రీ సాయి రాజ్ అపార్ట్‌మెంట్స్, లాల్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500015 | రూ.31,29,105/- (రూపాయలు ముప్పై ఒక లక్షల ఇరవై తొమ్మిది వేల ఒక వంద ఐదు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా, సికింద్రాబాద్ కంటోన్మెంట్, తిరుమలగిరి గ్రామంలో సర్వే నెం. 4, 5 మరియు 6/1లో సుమిత్ర అపార్ట్‌మెంట్స్ భవనంలోని 'బి' బ్లాక్‌లో, రెండవ అంతస్తులో మొత్తం సూపర్ ప్లింత్ ఏరియా 795.00 చదరపు అడుగులు, ఇందులో ఉమ్మడి ప్రాంతాలు మరియు 18 చదరపు అడుగుల పార్కింగ్ స్థలం ఉన్న 30 చదరపు గజాలు లేదా 25.08 చదరపు మీటర్ల అవిభక్త భూమి వాటాతో సహా, ఫ్లాట్ నెం. SA/B/205 యొక్క యావత్తు. సరిహద్దులు: ఫ్లాట్ నెం. SA/B/205 సరిహద్దులు: తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం. SA/B/207, పశ్చిమ: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నెం. SA/B/206, దక్షిణం: మెట్ల మార్గం మరియు ఫ్లాట్ నెం. SA/B/202., సుమిత్ర అపార్ట్‌మెంట్స్ సరిహద్దులు: తూర్పు: రహదారి, పశ్చిమం: పొరుగువారి భూమి, ఉత్తరం: రహదారి, దక్షిణం: పొరుగువారి భూమి. | 29/01/2026 / డిమాండ్ నోటీసు తేదీ 02/02/2026 |
| 3 | 1. రుణగ్రహీత: శ్రీ క్యాధరి బాల్‌రాజ్, తండ్రి. కె యాదగిరి, ఫ్లాట్ నెం-202, హెచ్.నెం.3-4-26/202, మాతా నిలయం, న్యూ నర్సింహా నగర్ కాలనీ, మల్లాపూర్, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500076. 2. సహ-రుణగ్రహీత: శ్రీమతి అనురాధ, భర్త కె బాల్‌రాజ్, ఫ్లాట్ నెం-202, హెచ్.నెం.3-4-26/202, మాతా నిలయం, న్యూ నర్సింహా నగర్ కాలనీ, మల్లాపూర్, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500076. | రూ. 22,59,745/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల నలభై ఐదు మాత్రమే) | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఎస్.ఆర్.ఓ నారపల్లి పరిధిలోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి గ్రామం మరియు మండలం, సర్వే నంబర్లు 108 నుండి 116 వరకు గల ప్లాట్ నెం. A-19లో నిర్మించబడిన, "మార్వెల్ హైట్స్" యొక్క నాల్గవ అంతస్తులో ఉన్న, ప్లింత్ ఏరియా 1006 చదరపు అడుగులు (ఉమ్మడి ప్రాంతాలు మరియు పార్కింగ్‌తో సహా) గల ఫ్లాట్ నెం. 403, మున్సిపల్ నెం. 5-99/403, (PTIN నెం. 1198011909) యొక్క యావత్తు. మొత్తం 933 చదరపు గజాలు లేదా 779.98 చదరపు మీటర్ల భూమిలో నుండి 17 చదరపు గజాలు లేదా 14.21 చదరపు మీటర్ల అవిభక్త భూమి వాటాతో పాటు, సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: భూమికి సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు గల రహదారి, పశ్చిమ: 20 అడుగుల వెడల్పు గల రహదారి, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు గల రహదారి, దక్షిణం: ప్లాట్ నెం. A-20, నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 403కి సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ మరియు మెట్ల మార్గం, ఉత్తరం: లిఫ్ట్, డక్ట్ మరియు ఖాళీ స్థలం, దక్షిణం: ఓపెన్ టు స్కై. | 29/01/2026 / డిమాండ్ నోటీసు తేదీ 02/02/2026 |

*పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మున్ముందు వడ్డీతో సహా చెల్లించాలి.
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేది: 04-02-2026, ప్రదేశం: ఎల్ బి నగర్ (హైదరాబాద్) — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

## అక్రిడిటేషన్ కార్డుల
# జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్,7ఫిబ్రవరి (సాక్ష్యం) ఫిబ్రవరి 9 నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈవీఎం గోదాములను
# పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ,7ఫిబ్రవరి (సాక్ష్యం) వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రం ఆవిష్కరణ



వరంగల్, 7ఫిబ్రవరి (సాక్ష్యం) ఫిబ్రవరి 12 వ జరిగే దేశవ్యాప్తంగా సమ్మె కు సంబంధించిన కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయీస్ యూనియన్ (సీ ఐ టి యు)ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ,26000 కనీస వేతనం ఇవ్వాలని,ఔట్సోరింగ్ రద్దు చేసి,పర్మనెంట్ చేయాలి, దహన సంస్కారాల కు 30000 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సింగరపు బాబు, జన్ను ప్రకాష్ ,సింగరపు కృష్ణా, ఎస్ శ్యామ్, బొజ్జ రాజు, ఆర్ సాంబయ్య జలగం కుమార్, ఆర్ భిక్షపతి,కొమ్ము. దాసు, బొజ్జా సతీష్,ధనలక్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు





కోదాడ ఫిబ్రవరి 7, (సాక్ష్యం) కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నులు, ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు శనివారం ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సీనియర్ విద్యారర్థినులు, జూనియర్ విద్యార్థి నులకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థినులు ఉన్నత విద్యలు పూర్తిచేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉన్నారని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించినాయి.

## 2వ వార్డులో స్వతంత్ర్య
# అభ్యర్థిని లావుడ్యా ఉషా రమేశ్ ముమ్మర ప్రచారం





కోదాడ ఫిబ్రవరి 7 (సాక్ష్యం కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 2వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిని లావుడ్యా ఉషా రమేశ్ శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావుడ్యా ఉషా రమేశ్ మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యురాలిగా భావించి యాపిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు లేకుండా చూస్తానన్నారు. మధ్యతరగతి గృహిణిగా తనకు ప్రజల అవసరాలు తెలుసునని అన్నారు. వార్డులో శాంతియుత వాతావరణం నెలకొనాలంటే తన ఎన్నిక తప్పనిసరి అని ప్రజలు గమనించాలని కోరారు. వార్డు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందన్నారు. ప్రచారంలో ఆమె వెంట పలువురు మహిళలు ఉన్నారు.

## మంత్రి సీతక్క సమక్షంలో
# కాంగ్రెస్ పార్టీలో చేరిన పాటి నర్సిరెడ్డి
### - బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన 50 మంది కార్యకర్తలు



చిట్యాల ఫిబ్రవరి 07(సాక్ష్యం); చిట్యాల పట్టణంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాటి నర్సిరెడ్డి ఆయనతోపాటు 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి శనివారం నాడు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీ లో చేరారు.చేరిన వారిలో తోకల నరెందర్ రెడ్డి,జయరపు శివప్రసాద్, పాటి బాస్కర్ రెడ్డి, కంచర్ల యాదయ్య, కొత్తపెల్లి నర్సింహా, కమ్మంపాటి అంజయ్య, చింతకాయల మహెష్ గౌడ్, దేవరపెల్లి సురెందర్ రెడ్డి, చికలమెట్ల సత్తయ్య,నాతి శ్రీకాంత్, కల్లెం నరెందర్,కల్లెం నాగరాజు, ఎర్ర అనిల్,శిరిషల వినయ్, కొత్తపల్లి యాదయ్య,సల్లం నరేష్ తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే శ్రీరామ రక్షా: డీఏఓ అనురాధ





వరంగల్ 7ఫిబ్రవరి (సాక్ష్యం) జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ మరియు వ్యవసాయ శాఖ వరంగల్ సహకారంతో స్పందన సర్వీసు సొసైటీ ద్వారా కృషి సఖీలు మరియు కమ్యూనిటీ మొబిలైజర్లకు 5 రోజులపాటు మొదటి రౌండు శిక్షణ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ వరంగల్ ఆవరణలో ప్రారంభించుకోవడం జరిగింది. ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముగింపు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అనురాధ మాట్లాడుతూ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో మీరు నేర్చుకున్న విషయాలను మీ గ్రామంలో ఉన్న రైతులకు వివరించాల్సిన అవసరము ఉందన్నారు.మీరు ఏదైతే నేర్చుకున్నారో మొదటగా మీ పొలంలో చేసిన తర్వాత రైతులకు చెప్పడానికి వీలవుతుంది. , రాబోయే రోజులలో మనకు ప్రకృతి వ్యవసాయమే అవసరమని చెప్పడం జరిగింది. ఈ ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో డాట్ సెంటర్ కోఆర్డినేటర్ విజయ భాస్కర్, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల, అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ కల్పన, కన్సల్టెంట్ సారంగపాణి, డాట్ సెంటర్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ విశ్వతేజ, గోవర్ధన్ రెడ్డి , ప్రకృతి వ్యవసాయం చేసే ఫార్మర్ సోమిరెడ్డి శాస్త్రవేత్త రాములు మరియు సిహెచ్ దయాకర్ టెక్నికల్ అగ్రికల్చర్ ఆఫీసర్ లు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ మీరందరూ 125 మంది రైతులకు మీరు ప్రకృతి వ్యవసాయానికి ఒక లీడర్ కాబట్టి మీరందరూ వారందరితో మాట్లాడి ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావడంలో మీ కృషి చాలా ఉ ంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన స్పందన సర్వీసు సొసైటీ కార్యదర్శి చొప్పరి సోమయ్య మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన రిసోర్స్ పర్సన్ లందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రత్యేకంగా మన డీఈవో అనురాధ కి ప్రత్యేకంగా మా స్పందన సర్వీసు చైతన్య సొసైటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న మహిళ రైతులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికలకై పగడ్బందీ ఏర్పాట్లు: వరంగల్ సీపీ



హనుమకొండ 7 ఫిబ్రవరి (సాక్ష్యం) పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధికారుల వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రూ తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.


# 35 వ వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
### - ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం - బిఆర్ఎస్ అభ్యర్థి దైద సత్యం






మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 07 (సాక్ష్యం న్యూస్) మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో గులాబీ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి దైద సత్యం మాదిగ ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని 35వ వార్డు గాంధీనగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉ ండి తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.దైద సత్యం అనే నేను గాంధీనగర్ విద్యానగర్ 35 వ వార్డు నా తండ్రి తల్లివయసు కలిగిన పెద్దలకు అమ్మల్లారా అక్కల్లారా నాతోటి అన్నలు తమ్ముళ్లు యువతకు విద్యార్థులకు మేధావులకు కార్మిక కర్షక మహా జనానికి మనవి వృత్తి రీత్యా గవర్నమెంట్ టీచర్ గా వందల మందికి పాఠాలు బోధించి నా విద్యార్థులు చాలా వరకు ఉన్నతమైన స్థానంలో ఉన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశ స్ఫూర్తితో మందకృష్ణ మాదిగ వ్యవస్థాపకులుగా స్థాపించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో 30 సంవత్సరాల ఉ ద్యమ పోరాటంలో ఎన్నో ఆటంకాలు ఎన్నో అవమానాలు ఏ బి సి డి వర్గీకరణ జరిగేంతవరకు గౌరవ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలను అనుసరిస్తూ వారు అడుగుజాడల్లో నడుస్తూ అలిసిపోలేదు ఆగలేదు మన గాంధీనగర్ లో గత 25 సంవత్సర కాలంలో జరిగిన స్థానిక వార్డ్ వార్డు కౌన్సిలర్ ఎన్నికలలో మన వార్డు అభివృద్ధి చేస్తారని గెలుపుకై సహకరిస్తూ ఉన్నాను ప్రస్తుతం గడిచిన 10 సంవత్సరాల కాలంలో మన గాంధీనగర్ మేదర్ బజారు 35 వార్డు ప్రజలు యువత అందరూ కలిసి అభివృద్ధి దిశగా తీసుకెళ్తారేమో అని నమ్మి గెలిపిస్తే ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉంది అందుకే ప్రభుత్వ టీచర్ రిటైర్డ్ అయిన నేను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తి కాన్సిరాం స్ఫూర్తి మందకృష్ణ మాదిగ నేర్పిన ఉద్యమ స్ఫూర్తి ఒక జిల్లా కలెక్టర్ గారిని ఒక జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ని హక్కులను మాట్లాడి చర్చించే విధంగా ఉన్న నేను ఎందుకు మౌనంగా ఉండాలి ఎందుకు నా 35 వార్డు అభివృద్ధి దిశగా అందరి సహకారంతో ఎందుకు ముందుకు తీసుకపో లేను అని అందుకే ప్రజాక్షేత్రంలో గెలవాలంటే ఒక పార్టీ అండదండలు ఉండాలి బి ఆర్ ఎస్ పార్టీలో చేరినాను మీ అందరూ సహకరించి కారు గుర్తుకు ఓటేస్తే నన్ను గెలిపిస్తే మన 35 వార్డు అభివృద్ధి ఏ విధంగా ఉ ంటదో చూడండి ఎందుకంటే గతంలో ఎంతో మంది ఎన్నో మాయ కల్లబొల్లి మాటలు చెప్పారు అధికార పార్టీ లేదు రెండు సంవత్సరాల నుంచి అధికార పార్టీ నే ఉంది ఎవరైనా చేసినారా వారి అవసరాల కోసం ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి ఆ పార్టీకి మారుతున్న ఓట్లు వేసిన వార్డు ప్రజల నమ్మకాన్ని నమ్ముకున్న కార్యకర్తలు మోసం చేసి చేసినారు మీరు కల్లారా చూసినారు ప్రజలారా వార్డులో ఓటు లేని అభ్యర్థి ఓట్లు లేని కొందరు అనుచర గణం మాయమాటలు నమ్మకండి ఇకనైనా 35 వార్డు ప్రజల ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి దైద సత్యం అనే నన్ను గెలిపించి 35 వ వార్డు అభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటూ మీరందరూ ఆప్యాయంగా పిలుచుకునే సత్యమయ్య సత్యమన్న సత్యం బాబాయ్ ఎమ్మార్పీఎస్ సత్యం సత్యం సార్ అను నేను చేతులు జోడించి నమస్కరిస్తూ కారు గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలోదైద. విజయకుమారి జయమ్మ, మంద.పద్మ, జోరిగల. భాగ్యలక్ష్మి, బల్గురి. తిరుపతమ్మ ఉబ్బపల్లి. శంకర్ నందిపాటి. నరెష్, దైద.సైదులు, అవిరెండ్ల. విజయ్ ఊర్ధండ. సైదులు దైద. రవి కిషోర్ ఇంతియాజ్ షైనహాజ్ రేణుక శరత్ కుమార్ వెంకటేష్ శ్రీకాంత్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే వేముల





చిట్యాల ఫిబ్రవరి 7(సాక్ష్యం); చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆరు వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెర్రీపోతుల సత్యనారాయణ, దేశపాక లత రాజేష్ ల చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటపూరం పరిధిలో ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.వార్డులో ఉన్న విద్యుత్తు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు,సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపడతామని స్పష్టం చేశారు.గత ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని,ప్రజలను మభ్యపెట్టిన పాలనకు ఇది తగిన సమాధానం కావాలని తెలిపారు. ఆరవ వార్డు అభ్యర్థి ని గెలిపిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.అలాగే,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు.ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా,అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,పోకల దేవదాస్,దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు,సిపిఎం సీనియర్ నాయకులు అవిశెట్టి శంకరయ్య, వనమా వెంకటేశ్వర్లు,కొమిడాల నర్సిరెడ్డి,పార్టీ మాధవరెడ్డి,మారగోని ఆంజనేయులు,కోతి కృష్ణారెడ్డి, రమేష్,చిరబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## సీమ గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

**బాబు ముందుచూపుతోనే అనంతకు 40 టిఎంసిల నీరు**
**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

అనంతపురం,ఫిబ్రవరి7: రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ప్రస్తుతం 40 టీఎంసీల మేర నీరు వస్తోందంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి, గంగపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్లముందే హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుచేసిందో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో రూ.804 కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతోపాటు 30 శాతం కాలువ పనులు చేశారన్నారు. తరువాత వైసీపీ హయాంలోఓ ఏం పనులు చేశారో చెప్పాలంటూ నిలదీశారు. ఉన్నవి రద్దు చేసి.. కొత్తవి తెస్తామని ప్రగల్భాలు పలికి.. ఆఖరుకు చేసింది ఏమీలేదన్నారు. అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించి, రూ.900 కోట్లు కొల్లగొట్టారన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేనికారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ.8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ నేతలు ఉనికి కాపాడుకునేందుకే మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పుత్తూరులో తీవ్ర విషాదం

ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్య

తిరుపతి,ఫిబ్రవరి7: పుత్తూరులో తీవ్ర విషాదం నెలకొంది. ఓ తల్లి తన ఇద్దరు కూతుళ్లతో కలిసి బలవన్మరణానికి పాల్పడటం అందరినీ కలచివేసింది. స్థానికంగా నివాసం ఉంటున్న శివ, పద్మ దంపతులకు తేజశ్రీ (7), లాస్య (5) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీసిటీ ప్రాంతంలో పద్మ భర్త శివ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. శనివారం పద్మ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబకలహాలు లేదా ఆర్థిక ఇబ్బందులే ఈ దారుణానికి కారణమని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు

డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు

విజయవాడ,ఫిబ్రవరి7: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న ఈ బస్సులో ఒక్కసారిగా వెనుక భాగంలో మంటలు వ్యాపించాయి. బస్సు వెనుక నుంచి పొగలు, మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే అప్రమత్తమయ్యాడు. పరిస్థితి ప్రమాదకరంగా మారుతున్నట్లు అర్థం చేసుకున్న డ్రైవర్.. బస్సును రోడ్డు పక్కకు ఆపి, అందులో ఉన్న ప్రయాణికులను తక్షణమే కిందకు దించాడు. అప్పటికే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. డ్రైవర్ తీసుకున్న వేగవంతమైన నిర్ణయం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన కాసేపటిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. క్షణాల తేడాతో ప్రయాణికులంతా ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు దగ్ధమవడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు. బస్సు వెనుక భాగంలో ఉన్న ఇంజిన్ లేదా వైర్లలో తలెత్తిన సాంకేతిక లోపమే అగ్నిప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది

## పేదలకు వరంగా సిఎం సహాయనిధి

లబ్దిదారులకు చెక్కులు అందచేసి మంత్రి

నంద్యాల,ఫిబ్రవరి7:
పేదల పాలిట కల్పతరువు సీఎం సహాయక నిధి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,పెట్టుబడులు ,మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులనుమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయక నిధి కింద 65 మంది లబ్దిదారులకు రూ. 9.20 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద ఇద్దరు లబ్దిదారులకు రూ.6.75 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయక నిధి పేద ప్రజలకు వరం లాంటిది అన్నారు. అనారోగ్యంతో బాధపడే ఎంతోమందిని సీఎం సహాయక నిధి కింద ఆదుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి బీసీ తెలిపారు. సీఎం సహాయక నిధి కింద త్వరితగతిన లబ్దిదారులకు సాయం అందేలా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు.పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

**కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం**

**పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం**

**నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం**

**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

రాజమండ్రి,ఫిబ్రవరి7:
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్ల పెట్టుబడులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సినిమా టూరిజం అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇక, కేరళ మోడల్‌ను అనుసరిస్తూ రాజమండ్రి, విజయవాడ నగరాల్లో హౌస్ బోట్లను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే



లక్ష్యమన్నారు. అయితే, గత వైసీపీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా నాశనమైందని మంత్రి విమర్శించారు. టూరిజంతో పాటు కళాకారులను కూడా మోసం చేశారని ఆరోపించారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఇకపై ఉగాది అవార్డులు అందజేస్తామని ప్రకటించారు. ÷ష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు మంత్రి కందుల దుర్గేష్? ఇందులో అధిక శాతం ఉద్యోగాలు పర్యాటక శాఖ ద్వారా కల్పించాలన్నదే పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతోందని మంత్రి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ తరహాలో అమరావతిలో 'క్వాంటమ్ వాలీ' నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.428 కోట్ల పెట్టుబడులు సమకూర్చినట్లు చెప్పారు. మరోవైపు.. 2027 జూన్ 26 నుంచి 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి ప్రకటించారు. గోదావరి నది పొడవున ఎక్కడ స్నానం చేసినా పుష్కర పుణ్యం లభిస్తుందనే విధంగా ప్రచారం చేస్తామని తెలిపారు. టూరిజం, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. రూ.428 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని వివరించారు. ఈ ఏడాది నుంచి సీ ప్లేన్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 7 యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేశామన్న ఆయన.. రూ.115 కోట్లతో హరిత హోటల్స్‌ను ఆధునికీకరించామని వెల్లడించారు. పురాతన మండువా ఇళ్లను.. హోంస్టేలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఏపీలో ఉన్న 21 పుణ్యక్షేత్రాల్లో టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఏపీలో 21 హౌస్‌బోట్లు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ పుష్కరాల్లో తొక్కిసలాట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును తిరిగి ముద్రించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటక డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్న దుర్గేశ్.. వెల్‌నెస్ సెంటర్లను సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటుచేసి పర్యాటక భవన్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పర్యాటక రంగాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో కళాకారులను హీనంగా చూశారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సికింద్రాబాద్ రాజకీయాల్లో కీలక మలుపు

మాణికేశ్వర్ నగర్‌లో గండికోట కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు భారీ చేరికలు

## అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో బలపడుతున్న పార్టీ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 7 (సాక్ష్యం): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ బలం వేగంగా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోందని నాయకులు తెలిపారు. మాణికేశ్వరీ నగర్ మెయిన్ రోడ్ నుంచి భారీ ర్యాలీగా పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.







పెరుగుతోంది. మాణికేశ్వరీ నగర్‌లో బస్తీలో వడ్డెర ఓబన్న ఉత్సవ కమిటీ మెంబర్, వడ్డెర బస్తి అధ్యక్షులు గండికోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ జాయినింగ్ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, బస్తీ ప్రముఖులు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇన్‌చార్జ్ అదం సంతోష్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు. సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు అదం సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని సీరియస్‌గా తీసుకుని, ప్రజల మధ్య నిత్యం ఉండే నాయకత్వంతో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అదం సంతోష్ కుమార్ పార్టీలో చేరికలు జరగడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ జెండాలు, పార్టీ నినాదాలతో మణికేశ్వర్ నగర్ కాంగ్రెస్ మయంగా మారింది. ప్రజల నుంచి లభించిన విశేష స్పందన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గండికోట కుమార్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతే ఈ చేరికలకు ప్రధాన కారణమని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని,అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు విశ్వాసంతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని ప్రతి డివిజన్‌లో గండికోట కుమార్ మాట్లాడుతూ, "మణికేశ్వర్ నగర్‌లో జరిగిన భారీ జాయినింగ్‌లు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సీతాఫలమండి డివిజన్‌ను గెలిపించి పార్టీని మరింత బలంగా నిలబెడతాం. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ లో చేరిన వారిలో వేముల గణేష్, ఆలకుంట మల్లికార్జున్, గండికోట కుమార్, శిరసు వెంకటేష్, ఓర్సు నరేష్, ఆటో అసోసియేషన్ నాయకులు, కంప్రెషన్ అసోసియేషన్, ఆలకుంట సొసైటీ, దక్షిణాది సంఘశీ, త్రిశక్తి అసోసియేషన్, కూరగాయల అసోసియేషన్, అల్లూరి సీతారామరాజు అసోసియేషన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతం

**వికసిత్ భారత్ బడ్జెట్ 2026**
**ముఖాముఖిలో కేంద్ర మంత్రి**

**విజయవాడ,ఫిబ్రవరి 7:** భారతదేశాన్ని 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ 2026 రూపొందించబడిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ భారత్ బడ్జెట్ 2026' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో బడ్జెట్ విశేషాలను, ఏపీ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సాంకేతిక ముఖచిత్రాన్ని మార్చివేయడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు వేదికగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్లో మూడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి వివరించారు.. వీటిలో దేశీయ ఉత్పత్తి ముఖ్యమైనదన్నారు. అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం కోసం దేశీయంగా వస్తువుల తయారీని ప్రోత్సహించడం. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో సమాజంలోని ప్రతి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే క్రమంలో కేంద్రం భారీ అడుగులు వేస్తోందని ఇరువురు నేతలు తెలిపారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్ హబ్‌ల నిర్మాణం కోసం రూ.40,000 కోట్లను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో సౌత్ కొరియన్ కంపెనీలు ఇప్పటికే రూ.749 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభపరిణామమని కేంద్రమంత్రి అన్నారు. 'వికసిత భారత్' కల సాకారం కావాలంటే 'వికసిత ఆంధ్రప్రదేశ్' నిర్మాణం కూడా అంతే ముఖ్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.


# టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

**క్వాంటమ్ గురించి అందరికన్నాముందే చర్చ**

**క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి**

**ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్**

అమరావతి,ఫిబ్రవరి7 :
భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి



తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 'క్వాంటం వ్యాలీ' అనే వినూత్న ఆలోచనకు మూలకారకులైన కామకోటి గారికి లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలిపారని, నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీ ద్వారా గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుపుతామని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## క్వాంటమ్ ఏర్పాటు చారిత్రక ఘట్టం

### దూరదృష్టి ఉన్న నాయకుడు చంద్రబాబు
### అమరావతిలో ఏర్పాటుపై మంత్రుల హర్షం

అమరావతి,ఫిబ్రవరి 7: భారత తొలి క్వాంటమ్ ఎకో సిస్టమ్‌కు అమరావతిలో శంకుస్థాపన ఓ చారిత్రక ఘట్టమని మంత్రులు అచ్చెన్నాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు ప్రశంసించారు. దేశ భవిష్యత్తును ముందే ఊహించే దూరదృష్టి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడుతోందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది కీలక మైలురాయి అని.. అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా రూపాంతరం చెందుతుందని అన్నారు. నవ్యాంధ్ర యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగాలు, అవకాశాలు.. భవిష్యత్తు టెక్నాలజీలకు కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి వేస్తున్న పునాది, రేపటి భారత భవిష్యత్తుకు దిశానిర్దేశర చేసే అడుగని అన్నారు. గ్లోబల్ టెక్నాలజీలో సరికొత్త విప్లవం అమరావతి క్వాంటమ్ వ్యాలీ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో నవ్యాంధ్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నెముకగా ఇది మారనుందని మంత్రులు వెల్లడించారు.

## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

### పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

విశాఖపట్నం,ఫిబ్రవరి 7: విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

## పెదవేగి గురుకుల పాఠశాలలో దారుణం

### ఉరేసుకుని పదోతరగతి విద్యార్థి దుర్మరణం

ఏలూరు,ఫిబ్రవరి 7: పెదవేగి గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈపిచర్ల అజిత్ అనే విద్యార్థి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. హాస్టల్ గదిలో ఎవరూలేని సమయంలో అజిత్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. వెంటనే విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపై విద్యార్థి మృతి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. అక్కడికి చేరుకున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు.. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. తన కొడుకు మరణానికి టీచర్లు, హాస్టల్ సిబ్బందే కారణమని అజిత్ తండ్రి రమేశ్ ఆరోపించారు. మరోవైపు పదో తరగతి పరీక్షల ఒత్తిడి, పరీక్షల భయం వల్ల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి ఆత్మహత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

## ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

### లోపాలను సవరించడానికే మార్పులు
### పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్

అనంతపురం,ఫిబ్రవరి7: ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణి చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు. బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ది పొందారన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు ప్రజలు మరచిపోలేదన్నారు. కొంత మంది కేటుగాళ్లు అధికారంలో ఉండి కూడా ఏ అభివృద్ధి చేయకుండా, వారు మాత్రమే అభివృద్ధి చెందారని వి మర్శించారు. అంతకు మునుపు ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సీఎం, డీసీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు బీజేపీ నాయకులు కేతిరెడ్డి దివాకర్‌రెడ్డి క్రికెట్ కిట్లు మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటచౌదరి, రమణ, చల్లాశ్రీనివాసులు, నారాయణస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

### అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ
### 50 ఎకరాల్లో కార్యాలయాలకు శంకుస్థాపన

అమరావతి,ఫిబ్రవరి 7: దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదిక అయ్యింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. హైదరాబాద్ హైటెక్ సిటీతో మారిన టెక్నాలజీ గతి, ఇప్పుడు అమరావతి క్వాంటమ్ వ్యాలీతో మరింత జోరుగా ముందుకు సాగనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది.




లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి దక్కనుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ÷నాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని

క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ÷నాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య



శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది.

భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్‌కు కేంద్ర సహకారం

### టెక్నాలజీ అభివృద్ధిలో కీలకం కానుందన్న కేంద్రమంత్రి

అమరావతి,ఫిబ్రవరి 7: నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో జితేంద్రసింగ్ మాట్లాడారు. ఈ పునాది రాయి.. దేశ క్వాంటమ్ మిషన్‌కు మూలం కానుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. 2024 తర్వాత ప్రతి చోటా క్వాంటమ్ టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు వస్తాయి. క్వాంటమ్ మిషన్ అన్ని రంగాల్లో కీలకం కానుంది. అందుకే నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించాం అని కేంద్రమంత్రి వివరించారు. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో అని అన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు తేనుందని కేంద్రమంత్రి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్
- శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి 7: అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

### భవిష్యత్ దిక్సూచిగా ప్రతిపాదనలు
### బడ్జెట్‌పై చర్చలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి7 : బడ్జెట్ ప్రజలకు మేలుచేసేదిగా, దేశ అభివృద్ధికి దోహదపేడిగా ఉందని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బ్జడెట్ ఎన్నికల బ్జడెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బ్జడెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో



అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బ్జడెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు. ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. తంవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బ్జడెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బ్జడెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. హకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ తొలిసారిగా రూ.52కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను విజయవంతంగా తొలగించిన యశోదా హాస్పిటల్స్ వైద్య బృందం

## – అధునాతన ల్యాప్రోస్కోపిక్ గైనకాలజీ శస్త్రచికిత్సతో భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను విజయవంతంగా తొలగించిన యశోదా హాస్పిటల్స్ వైద్యబృందం



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 07 (సాక్ష్యం న్యూస్)** ప్రజనన వయస్సులో ఉన్న మహిళల్లో గర్భాశయ ఫైబ్రాయిడ్‌లు సాధారణంగా కనిపించే గైనకాలజీ సమస్యలలో ఒకటి. చాలా సందర్భాల్లో చిన్న ఫైబ్రాయిడ్‌లు లక్షణాలు లేకుండా ఉండిపోతే, భారీ మరియు అనేక ఫైబ్రాయిడ్‌లు ఉన్నప్పుడు తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, అధిక మాసిక రక్తస్రావం, రక్తహీనత, వంధ్యత సమస్యలు మరియు జీవన నాణ్యతలో గణనీయమైన తగ్గుదల ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా యువ మహిళల్లో గర్భాశయాన్ని సంరక్షిస్తూ భారీ ఫైబ్రాయిడ్‌లను తొలగించడం అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సగా పరిగణించబడుతుందిభారీ లేదా అనేక ఫైబ్రాయిడ్‌లున్న సందర్భాల్లో సంప్రదాయ ఓపెన్ శస్త్రచికిత్స ద్వారా అధిక రక్తస్రావం, దీర్ఘకాల ఆసుపత్రి, శస్త్రచికిత్సానంతర సంక్లిష్టతలు వంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. అయితే ఆధునిక ల్యాప్రోస్కోపిక్ గైనకాలజీ శస్త్రచికిత్సా విధానాల వల్ల, అనుభవజ్ఞులైన వైద్యులు మరియు సరైన మౌలిక సదుపాయాలు ఉన్న ఆసుపత్రుల్లో భారీ ఫైబ్రాయిడ్‌లను కూడా సురక్షితంగా తొలగించడం సాధ్యమవుతోంది. ఇటీవలి ఒక క్లిష్టమైన గైనకాలజీ కేసులో, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్‌తో బాధపడుతున్న యువతికి అధునాతన ల్యాప్రోస్కోపిక్ మయోమెక్టమీ (మోర్సెలేషన్‌తో) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, గర్భాశయాన్ని పూర్తిగా సంరక్షించారు.

**కేసు వివరాలు**

29 ఏళ్ల మహిళ గత మూడు నెలలుగా తరచూ పొత్తికడుపు నొప్పి, అధిక మరియు అసమాన మాసిక రక్తస్రావంతో యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సంప్రదించారు. ప్రతి 21 రోజులకు ఒకసారి 5--7 రోజుల పాటు మాసిక ధర్మం ఉండటం, రోజుకు అనేక సానిటరీ ప్యాడ్స్ వినియోగించాల్సిన పరిస్థితి రావడం వల్ల ఆమె రోజువారీ జీవితం తీవ్రంగా ప్రభావితమైంది. అల్ట్రాసౌండ్ మరియు ఎంఆర్ఐ పరీక్షల్లో సుమారు 20 ఐ 20 సెం.మీ. పరిమాణంలో ఉన్న భారీ పెడుంక్యులేటెడ్ సబ్‌సీరోసల్ ఫైబ్రాయిడ్‌తో పాటు, వివిధ పరిమాణాల్లో ఇన్‌ట్రామ్యూరల్ ఫైబ్రాయిడ్‌లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. రోగి వయస్సు మరియు గర్భాశయ సంరక్షణ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని శస్త్రచికిత్స చేయాలని యశోదా ఆసుపత్రి వైద్యులు నిర్ణయించారు.

**నిర్ధారణ భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్**

అనేక గర్భాశయ ఫైబ్రాయిడ్‌లు (సబ్‌సీరోసల్, ఇన్‌ట్రామ్యూరల్) అధిక మాసిక రక్తస్రావం -- రక్తహీనత ప్రమాదం చేసిన చికిత్సలు 24--01--2026న జనరల్ అనస్థీషియా కింద ల్యాప్రోస్కోపిక్ మయోమెక్టమీ మోర్సెలేషన్‌తో నిర్వహించారు. శస్త్రచికిత్సలో భారీ ఫైబ్రాయిడ్‌తో పాటు ఇతర ఫైబ్రాయిడ్‌లను సురక్షితంగా తొలగించి, గర్భాశయ గోడను జాగ్రత్తగా పునర్నిర్మించారు. తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. అనంతరం రోగిని సమీపంగా పర్యవేక్షిస్తూ యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ మందులు మరియు సహాయక చికిత్స అందించారు. ఎలాంటి ప్రధాన సంక్లిష్టతలు లేకుండా రోగి త్వరగా కోలుకున్నారు.

**వైద్యుల అభిప్రాయాలు**

యువ మహిళల్లో భారీ మరియు అనేక గర్భాశయ ఫైబ్రాయిడ్‌లు శస్త్రచికిత్స పరంగా మరియు భవిష్యత్ ప్రజనన పరంగా పెద్ద సవాల్‌గా మారతాయి. ఆధునిక ల్యాప్రోస్కోపిక్ విధానాల వల్ల ఇప్పుడు భారీ ఫైబ్రాయిడ్‌లను కూడా గర్భాశయాన్ని కాపాడుకుంటూ సురక్షితంగా తొలగించడం సాధ్యమవుతోంది. ఈ కేసులో ఖచ్చితమైన శస్త్రచికిత్సా ప్రణాళిక, మినిమల్లి ఇన్వేసివ్ విధానం మరియు శస్త్రచికిత్సానంతర జాగ్రత్తల వల్ల ఈ కేసులో అద్భుతమైన ఫలితం సాధించగలిగామని డా. జ్యోత్స్న ఎం.వి,కన్సల్టెంట్ ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు, యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ ఫలితం చికిత్స అనంతరం రోగి నాడీ స్థితి క్రమంగా స్థిరపడింది. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన తర్వాత, తదుపరి న్యూరో రిహాబిలిటేషన్ మరియు ఫాలోఅప్ సూచనలతో రోగిని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.

**యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన**

ఈ కేసు ద్వారా మహిళల ఆరోగ్యానికి సంబంధించిన క్లిష్టమైన మరియు పెద్ద పరిమాణంలో ఉన్న గర్భాశయ ఫైబ్రాయిడ్‌లను అత్యాధునిక విధానంలో శస్త్రచికిత్స ద్వారా తొలగించడంలో యశోదా హాస్పిటల్స్ వైద్యబృందానికి ఉన్న ఉన్నత స్థాయి వైద్య సామర్థ్యం మరోసారి స్పష్టమవుతోంది. యువ మహిళల్లో గర్భాశయాన్ని సంరక్షిస్తూ, భారీ ఫైబ్రాయిడ్‌లను తొలగించడానికి చేసే శస్త్రచికిత్స చాలా పెద్ద సవాల్ తో కూడుకున్న అంశం. సకాలంలో నిర్ధారణ, వైద్య మూల్యాంకనం, మరియు ఆధునిక ల్యాప్రోస్కోపిక్ విధానంలో యశోదా వైద్యులు ఈ కేసులో సకాలంలో సరైన వైద్యాన్ని అందించి తమ సమర్థతను చాటుకున్నారు. ఈ విజయం యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్లో అందుబాటులో ఉన్న ఆధునిక లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన గైనకాలజీ శస్త్రవైద్యులు, నిపుణులైన అనస్థీషియా మరియు క్రిటికల్ కేర్ బృందాల సమన్వయానికి నిదర్శనంగా నిలుస్తోంది. భారీ మరియు అనేక ఫైబ్రాయిడ్‌లున్న కేసుల్లో కూడా గర్భాశయాన్ని పూర్తిగా కాపాడుకుంటూ శస్త్రచికిత్స నిర్వహించడం ద్వారా రోగి త్వరగా కోలుకునేలా చేయగలిగింది. సాక్ష్యాధారిత ఎవిడెన్స్ బేస్డ్ వైద్య విధానాలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, నిపుణులైన వైద్య బృందాలు, మరియు సమగ్ర శస్త్రచికిత్సానంతర సంరక్షణతో మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత క్లిష్టమైన కేసులను కూడా సమర్థవంతంగా నిర్వహించడంలో యశోదా హాస్పిటల్స్ నిరంతరం ముందంజలో ఉంటోందని,యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. యశోదా హాస్పిటల్స్‌లోని అన్ని శాఖల్లో ఆధునిక లాపరోస్కోపిక్ గైనకాలజీ శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన మహిళా వైద్య నిపుణులు, మరియు 24/7 క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాదం ఉన్న కేసులను కూడా సకాలంలో సరైన చికిత్స అందించి విజయవంతంగా నిర్వహించే సామర్థ్యం యశోదా హాస్పిటల్స్‌కు ఉందని వారు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన ఎ. వాసుకిరణ్ రెడ్డి ఫోన్ నెంబర్లను 97057 71230 99499 98378 సంప్రదించాలని కోరారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## – పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) – మహిళా సంఘాలకు రైస్ మిల్లును కేటాయిస్తాం
## – చిట్యాల మున్సిపాలిటీలో 12 మంది కౌన్సిలర్లను గెలిపించాలి – కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే వేముల





**చిట్యాల ఫిబ్రవరి 07(సాక్ష్యం);** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు.చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శనివారం నాడు నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్నా కైలాస నేత నకిరేకల్ వేముల వీరేశం తో మంత్రి కలిసి పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు అనంతరం మంత్రి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని తెలిపారు.మహిళల సంఘం తరపున చిట్యాల పట్టణానికి రైస్ మిల్లును తప్పకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇంట్లో ప్రతి మహిళ సంతోషంగా ఉంటే కుటుంబ సభ్యులు అంతా సంతోషంగా ఉంటారు అని పేర్కొన్నారు. మహిళా సంఘాలలో మహిళ లోన్ తీసుకొని మరణించిన ఎడల రెండు లక్షల రూపాయల మాఫీని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేసేది రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్థానిక ఎంపీ ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉండడంతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి సునాయాసంగా జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గర ఉండడంతో మున్సిపాలిటీలకు ఎక్కువ నిధులు మంజూరు చేయడానికి అవకాశం ఉంది అని అన్నారు.ఇప్పటికే గత కొద్దిరోజుల క్రితం మున్సిపాలిటీకి 15 కోట్లు మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.చిట్యాల మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు హస్తము గుర్తుపై పార్టీ ఓటు వేసి అలాగే ఒకటో వార్డు సిపిఎం అభ్యర్థిని సుత్తి కొడవలి గుర్తింపు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అంతకుముందు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ఇంకా 850 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అవసరం ఉందన్నారు.మహిళా సంఘాల వారు రైస్ మిల్లును మంజూరు చేయాలని కోరుతున్నారని తెలిపారు.గత పది సంవత్సరాల పాలనలో పేదలకు సరైన ఇండ్ల కేటాయింపులు జరగలేదని విమర్శించారు. చిట్యాల మున్సిపాలిటీలో 12 మంది కౌన్సిలర్లు గెలిపించి సీతక్క బహుమతి అందజేస్తామని పట్టణానికి నిధులు కేటాయించే బాధ్యత మంత్రి సీతక్క ది అన్నారు. డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మురిగిపోతుంది అది అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు.మున్సిపాలిటీలోని 12 కౌన్సిలర్లు గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,జడల చిన మలయ్య, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాజీ ఎంపీ చైర్మన్ పందిరి శ్రీనివాస్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,పాటి మాధవరెడ్డి,వనమా వెంకటేశ్వర్లు, ఏనుగు రఘుమారెడ్డి,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృత ప్రచారం




**చిట్యాల ఫిబ్రవరి 07(సాక్ష్యం);** చిట్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. చిట్యాల మున్సిపాలిటీ 4వ వార్డ్ కృష్ణ నాయక్, 5వ వార్డు అభ్యర్థి చిర్రబోయిన సమత శ్రీకాంత్,6 వ వార్డు అభ్యర్థి జడల సంతోషి ఆది మల్లయ్య మద్దతుగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అమలైన రైతు బంధు,రైతు బీమా,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,దళిత బంధు వంటి పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.రాబోయే కాలంలో కూడా పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీపీ వెంకటేష్ గౌడ్,రాచకొండ కిష్టయ్య,కొలను సతీష్ గౌడ్, జమాశీడ్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, గుణగంటి వెంకటేశం గుణగంటి, మేడి శ్రీను, బాతరాజు రవీందర్, కార్యకర్తలు,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూచిపూడి గ్రామస్తులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## – నల్లబండగూడెం బ్రాంచ్ మేనేజర్ సుల్తాన్ వెంకయ్య




**కోదాడ ఫిబ్రవరి 7, (సాక్ష్యం)** కూచిపూడి గ్రామస్తులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామ బ్రాంచ్ మేనేజర్ సుల్తాని వెంకయ్య అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో శనివారం నిర్వహించిన ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను సూచించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా, జీవన జ్యోతి పథకాలకు అర్హులైన ఖాతాదారులు తప్పక దరఖాస్తు చేసుకోవాలన్నారు. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు, రైతులకు రుణాలు అందించడంలో మునగాల శాఖ ముందంజలో ఉందన్నారు. అపరిచిత వ్యక్తులకు ఆధార్ ఓటీపీ, ఇతర ఓటీపీలు చెప్పి మోసపోవద్దన్నారు. డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారిపట్ల జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఖాతాదారులకు అవగాహన కలిగేలా కళాజాత బృందం ఆటపాటలతో అరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కోట్యా నాయక్



**కోదాడ ఫిబ్రవరి 7 (సాక్ష్యం)** కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కోదాడ పట్టణంలోని బాలాజీనగర్ కు చెందిన కోట్యా నాయక్ నియమితులయ్యారు. టీపీసీసీ శనివారం నియమించిన మానిటరింగ్ కమిటీలో కోట్యా నాయక్ సభ్యుడిగా ఉన్నాడు. ఈయన నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కాటం వెంకన్న



**చిట్యాల ఫిబ్రవరి 7(సాక్ష్యం);** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామం అభివృద్ధి కొరకు పంచాయతీరాజ్,శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి అనసూయ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కాటం వెంకన్న అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పించడానికి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు ఏర్పుల కురు యాదయ్య నాగరాజు నవ్య శ్రీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు




**చిట్యాల ఫిబ్రవరి 07(సాక్ష్యం);** చిట్యాల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా టిఆర్ఎస్ ఏడో వాడు అభ్యర్థి కూరేళ్ల జ్యోతి లింగస్వామి ఎనిమిదో వార్డు అభ్యర్థి కందాటి రమేష్ రెడ్డి శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం అభ్యర్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నామని తెలిపారు ముఖ్యంగా కెసిఆర్ చేసినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఇప్పటికీ మద్యలో మెదులుతున్నాయని ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గత ఐదు సంవత్సరాల కాలంలో చిట్యాల మున్సిపాలిటీలో చిరుమర్తి లింగయ్య చేసినటువంటి అభివృద్ధి సంక్షేమము తమను గెలిపిస్తుందనీ అని అన్నారు.మమ్మల్ని ఆశీర్వదించండి వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాం. ఈ కార్యక్రమంలో జిట్టా బొందయ్య, బొబ్బిలి శివశంకర్ రెడ్డి,పోలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నా మెమోరియల్ స్కూల్ 24వ వార్షికోత్సవం









చౌటుప్పల్ ఫిబ్రవరి 7 (సాక్ష్యం ) చౌటుప్పల్ మండల కేంద్రంలోని అన్నా మెమోరియల్ స్కూల్ 24వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జి చిన్నపరెడ్డి మాట్లాడుతూ.. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఎంఈఓ గురువా రావు మాట్లాడుతూ..విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు.హో ఈ యొక్క కార్యక్రమంలో పంతంగి గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, చిన్నపరెడ్డి సోదరుడు జి ఫాన్సీస్ రెడ్డి, వారి యొక్క అమెరికా మిత్రులు ఎలిజిబెత్ పాఠశాల ప్రిన్సిపల్స్ రాణి, సునీత, పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 11వ వార్డు అభివృద్ధి గోశిక వినయ్ తోటే సాధ్యం



చౌటుప్పల్ ఫిబ్రవరి 7 (సాక్ష్యం ) 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోషిక వినయ్ విజయాన్ని కాంక్షిస్తూ.. వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తోటి గెలిపించాలని ఈ సందర్భంగా వార్డు ప్రజలను కోరారు. వార్డు అభివృద్ధి గోశిక వినయ్ తోనే సాధ్యమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో 11వ వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు.ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి వార్డు అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోశిక ప్రభాకర్, గోషిక రవి, గోశిక నరసింహ, బడుగు నరసింహ, గుర్రం పాండురంగం, కర్నాటి శ్రీశైలం పిల్లలమర్రి యాదగిరి, గోశిక ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## 05 వ వార్డుపై గులాబీ జెండా ఎగరవేస్తాం

– ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటా – బిఆర్ఎస్ అభ్యర్థి లావూరి అరుణ






మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 07 (సాక్ష్యం న్యూస్) మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 05వ వార్డులో గులాబీ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి లావూరి అరుణ సుధాకర్ శనివారం ప్రచారంలో భాగంగా ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 05వ వార్డు హౌసింగ్ బోర్డు ఈదుల గూడాలోఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని చెప్పారు. ప్రజలకు తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి విక్కీ భాయ్, గంజి విజయ్, ఎడబోతు సంతు, పండు, బోగు కార్తీక్ రెడ్డి పొదిల విక్కీ, వినోద్ నరేందర్ (దిన్ని) జొన్నలగడ్డ జానకిరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న 'దేవార్చన' భరత నాట్య నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 7 : పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్దం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలను భరత నాట్య నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

### త్వరలో హెచ్ఎంటి నగర్ పెద్ద

## చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం



ఉప్పల్, ఫిబ్రవరి 7 (సాక్ష్యం): రూ.30 కోట్ల వ్యయంతో హెచ్ఎంటి నగర్‌లోని పెద్ద చెరువును ఉప్పల్ నల్లచెరువు తరహాలో సుందరీకరించేందుకు త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు.శనివారం సుందరీకరణకు సంబంధించిన డిజైన్లు, డ్రాయింగ్‌ల కోసం కాంట్రాక్టు పొందిన ఏజెన్సీ ప్రతినిధులు చెరువు పరిసర ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. ముందుగా చెరువులోకి మురుగునీరు ప్రవేశించకుండా డైవర్షన్ నాలా నిర్మించనున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు. అనంతరం చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, విస్తృత గ్రీనరీ అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు చెరువు మధ్యలో ఐలాండ్‌ను అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులతో కార్పొరేటర్ మాట్లాడి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి









చౌటుప్పల్ ఫిబ్రవరి 7 (సాక్ష్యం) మున్సిపల్ ఎన్నికల్లో సంక్షేమానికి పట్టం కట్టేలా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మున్సిపాలిటీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా చౌటుప్పల్ మున్సిపాలిటీ మారాలన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో లక్షలాది మందికి రేషన్‌కార్డులు అందించి, ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం ఇచ్చి పేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని పదేండ్లలో ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోమందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ళను ఎంతోమంది పేదలకు ఇచ్చిందన్నారు. మునుముందు ఇంకా ఇందిరమ్మ ఇండ్లు మున్సిపాలిటీలో మంజూరు అవుతాయని హామీ ఇచ్చారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ నిర్బంధాలు ఉండేవని, నేడు ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికి పూర్తి స్వేచ్ఛ ఉ ఒదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి మున్సిపాలిటీ ప్రజలు ఓటు వేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మున్సిపాలిటీ ప్రజలను కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో చౌటుప్పల్ మున్సిపల్ ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.కౌన్సిలర్లు వేరే వాళ్లు ఉంటే పనిచేయరని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ ప్రజలకు తెలిపారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికలలో మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించాలి

– మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ









చౌటుప్పల్ ఫిబ్రవరి 7 (సాక్ష్యం ) చౌటుప్పల్ పురపాలక ఎన్నికలలో బిఆర్ఎస్ , సిపిఐఎం మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలో 9వ వార్డు సిపిఎం అభ్యర్థి దండ అరుణ్,10వ వార్డు సిపిఎం అభ్యర్థి గోశిక సుమతి, 16వ వార్డు సిపిఎం అభ్యర్థి బత్తుల జయమ్మ, 19వ వార్డు సిపిఎం అభ్యర్థి బత్తుల శ్రీశైలం గౌడ్, 20వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జూన్ వేస్లీ లు నిర్వహించారు. మిత్రపక్షాల అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పురపాలక ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా చివరి నిమిషం వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.వార్డు సమస్యలు పరిష్కారం కావాలి అంటే మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.పురపాలక కేంద్రంలో డ్రైనేజీ, రోడ్డు, మంచినీటి సమస్యల చేత అనునిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పట్టణం అభివృద్ధి, వార్డుల అభివృద్ధి మిత్రపక్షాల బలపరిచిన అభ్యర్థులతోనే సాధ్యం అవుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని అన్నారు. అలోచన చేసి అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి సీపీఎం నాయకులు బూరుగు కృష్ణ రెడ్డి, ఎండి పాషా, గోశిక కరుణకర్, గంగాదేవి సైదులు,జెల్లల పెంటయ్య, వనం ఉపేందర్, గుణమోని ఐలయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి యెర్ర రజిని గెలుపు ఖాయం

– భారీ మెజార్టీ పైనే దృష్టి
– దశాబ్దాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన దంపతులు
– యెర్ర రజిని వరప్రసాద్ రావ్‌లు
– ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ, ఫిబ్రవరి 07 (సాక్ష్యం):- మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యెర్ర రజిని వరప్రసాద్ రావ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఓటర్లను కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 8 వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వారికి పదవి లేకపోయినా 8వ వార్డు ప్రజలకు ప్రజా సేవలో గత 20 ఏళ్లుగా నిమగ్నమై పని చేస్తున్నారని, పేదల కోసం తన సొంత ఖర్చులతోనే ఆర్థిక సహకారం అందిస్తున్నారని అన్నారు. వారు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రజినీ మాట్లాడుతూ ఎన్ జి ఓ ద్వారా పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు వేలాది మంది నిరుపేదలకి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. తాను 8వ వార్డు కౌన్సిలర్ గా గెలిస్తే వార్డు అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తామని ఓటర్లకి తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలని సంపూర్ణంగా వార్డుకు తీసుకొస్తామని చెప్పారు. మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేసి మోడ్రన్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రతి సమస్యను తాను దగ్గరుండి పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు . డబ్బు మీద వ్యామోహం తమకు లేదని, వార్డు ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు. వారు వినూత్నంగా తాము చేసిన సేవలను వివరిస్తూ ప్రచారం చేశారు. 8వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నాకు ఓటు వేయటానికి ఉ త్సాహంగా ఉన్నారని ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలి పించుకోవడానికి ఓటర్లు సుముఖంగా ఉన్నారని ఈ క్రమంలో గత మూడు రోజులుగా విస్తృతంగా 8వ వార్డులో పర్యటిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని గెలుపు ఖాయంగా వార్డు ప్రజలు ప్రజలు చెప్పుకుంటున్నారని నేను గెలిస్తే వార్డుకు మంచి అవకాశాలు ఉంటాయని, ప్రజల్లో చర్చ జరుగుతుందని గెలుపే ధ్యేయంగా ప్రజల్లో దూసుకుపోతున్నామని భారీ మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నామని రజినీ అన్నారు.

# విద్యార్థులే గురువులు: స్టూడెంట్స్ చేతిలో పాఠశాల పాలన



మెదక్ జిల్లా, టేక్మాల్, ఫిబ్రవరి 7,(సాక్ష్యం న్యూస్) :- మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ధనురా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు పాటు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రతిరోజూ పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు ఈసారి బోధకులుగా బాధ్యతలు చేపట్టి తమలోని ప్రతిభ, నాయకత్వ లక్షణాలను చక్కగా ప్రదర్శించారు.పాఠశాలలో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, జిల్లా కలెక్టర్ వంటి వివిధ పదవులను స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించారు. ప్రధానోపాధ్యాయులుగా బి. వైష్ణవి, జిల్లా విద్యాధికారిగా పూజ, మండల విద్యాధికారిగా రజియా, జిల్లా కలెక్టర్‌గా భాను ప్రసాద్ వ్యవహరించగా, ఉ పాధ్యాయులుగా చరణ్, సరిత, శ్రీ వాణి, లింగమయ్య, విష్ణువర్ధన్, శివ, మహేష్, కిరణ్ కుమార్, మనోహర్ తదితరులు బోధన చేశారు. విద్యార్థుల బోధన తీరును పాఠశాల ఉపాధ్యాయ బృందం పర్యవేక్షిస్తూ, వారి నైపుణ్యాలను పరిశీలించి ప్రోత్సహించారు. పోటీతత్వంతో విద్యార్థులు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని చాటి చెప్పారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. సాధారణంగా యూనిఫామ్‌లో వచ్చే విద్యార్థులు ఈసారి రంగురంగుల దుస్తుల్లో హాజరై సీతాకోకచిలుకల వలే సందడి చేశారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉత్తమంగా బోధించిన వారికి ఉపాధ్యాయులు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, బాధ్యతాభావం పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు.




29 పరుగుల తేడాతో అతికష్టం మీద గెలుపు

సూర్యకుమార్ యాదవ్ అజేయ హాఫ్ సెంచరీ

దారుణంగా విఫలమైన మిగతా బ్యాటర్లు

# అమెరికాపై టీమిండియా విజయం

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా శుభారంభం చేసింది. గ్రూప్-ఏలో భాగంగా అమెరికాతో వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన తమ తొలి మ్యాచ్‌లో టీమిండియా 29 పరుగుల తేడాతో గెలుపొందింది. పసికూన అమెరికా నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైనా.. సూర్యకుమార్ యాదవ్ అద్భుత బ్యాటింగ్, బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో ఓటమి నుంచి గట్టెక్కింది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినా.. బ్యాటింగ్ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 161 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(49 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84 నాటౌట్) ఒక్కడే అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాక్‌విక్(4/25) నాలుగు వికెట్లు తీయగా.. హర్మీత్ సింగ్(2/26) రెండు వికెట్లు పడగొట్టాడు. అలీ ఖాన్(1/13), మహమ్మద్ మోహ్‌సిన్(1/16) తలో వికెట్ తీసారు. సీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా పసికూన అమెరికాతో జరుగుతున్న మ్యాచ్‌లో అనూహ్య ఆటతీరుతో పెవిలియన్‌కు క్యూ కట్టారు. సిక్సర్లు దేవుడెరుగు.. వికెట్లు పడకపోతే చాలురా అయ్యా అని అభిమానులు దేవుడిని కోరుకునేటర్లు ఆడారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(49 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84 నాటౌట్) ఒక్కడే అజేయ హాఫ్ సెంచరీతో రాణించడంతో టీమిండియా గౌరవప్రదమైన స్కోర్ అందుకుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 161 పరుగులు చేసింది. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాక్‌విక్(4/25) నాలుగు వికెట్లు తీయగా.. హర్మీత్ సింగ్(2/26) రెండు వికెట్లు పడగొట్టాడు. అలీ ఖాన్(1/13), మహమ్మద్ మోహ్‌సిన్(1/16) తలో వికెట్ తీసారు. గత రెండేళ్లుగా దూకుడైన ఆటతీరుతో అలరించిన టీమిండియా..



పసికూన అమెరికాను చితక్కొడుతుందని భావించిన అభిమానులకు ఊహించని షాక్ తగిలింది. విధ్వంసానికి మారుపేరైనా అభిషేక్ శర్మ(0) గోల్డెన్ డకౌట్ అవ్వగా.. దూకుడైన బ్యాటింగ్‌తో ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకున్న ఇషాన్ కిషన్(20), మిడిలార్డర్ బ్యాటర్ తిలక్ వర్మ(25) వెనువెంటనే పెవిలియన్ చేరారు. ఈ మూడు వికెట్లను అమెరికా ప్రైమ్ బౌలర్ వాన్ షాక్ తీయడం గమనార్హం. బ్యాటింగ్‌లో ప్రమోషన్ అందుకొని అప్‌ది ఆర్డర్ వచ్చిన శివమ్ దూబే(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగడంతో పవర్ ప్లేలోనే టీమిండియా 4 వికెట్లు కోల్పోయి 46 పరుగులే చేసింది. ఈ పరిస్థితుల్లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు.

కానీ తన శైలికి భిన్నంగా నిధానంగా ఆడలేకపోయిన రింకూ సింగ్(6) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన హార్దిక్ పాండ్యా(5) కూడా భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. దాంతో టీమిండియా 77 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగింది. కనీసం 100 పరుగులైనా చేస్తుందా? అనిపించింది. కానీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. అక్షర్ పటేల్(14)తో కలిసి జట్టును అందుకున్నాడు. తనదైన బౌండరీలతో పరుగులు రాబట్టాడు. అక్షర్ కూడా వరుసగా రెండు బౌండరీలు బాదడంతో జట్టు స్కోర్ 100 దాటింది. 41 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని హర్మీత్ సింగ్ విడదీసాడు. అక్షర్ పటేల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. అర్ష్‌దీస్ సింగ్ సాయంతో సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత టాపార్డర్‌ను కుప్పకూల్చిన వాన్ షాక్‌విక్ వేసిన 19వ ఓవర్‌లో సూర్య.. బౌండరీ, సిక్స్ బాదాడు. అయితే ఇదే ఓవర్‌లో అర్ష్‌దీప్ సింగ్‌ను వాన్ షాక్ విక్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. నేత్రవాల్కర్ వేసిన ఆఖరి ఓవర్‌లో సూర్య 4,6,6, 4,0,1 బాది 21 పరుగులు పిండుకున్నాడు. దాంతో టీమిండియా 161 పరుగులు చేయగలిగింది.

అనంతరం అమెరికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 132 పరుగులే చేసి ఓటమిపాలైంది. మిలింద్ కుమార్(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34), సంజయ్ కృష్ణమూర్తి(31 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/29) మూడు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్(2/22), అర్ష్‌దీప్ సింగ్(2/18) రెండేసి వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి ఒక వికెట్ దక్కింది. 162 పరుగుల లక్ష్యఛేదనలో అమెరికాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ వేసిన రెండో ఓవర్‌లో భారీ సిక్సర్ బాదిన ఆండ్రీస్ గౌస్.. అదే ఓవర్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన మరుసటి ఓవర్‌లో యూఎస్‌ఏ కెప్టెన్ మోనాంక్ పటేల్(0) డకౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన సాయితేజ ముక్కమల్ల(2)ను సిరాజ్ తన రెండో ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో అమెరికా 13 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో మిలింద్ కుమార్, సంజయ్ కృష్ణమూర్తి అమెరికాను ఆదుకున్నారు. భారీ షాట్లతో భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. నాలుగో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని వరుణ్ చక్రవర్తి విడదీసాడు. ఇషాన్ కిషన్ సాయంతో మిలింద్ కుమార్‌ను స్టంపౌట్ చేశాడు. దూకుడుగా ఆడుతున్న సంజయ్ కృష్ణమూర్తిని ఔట్ చేసిన అక్షర్ పటేల్.. మరుసటి బంతికే హర్మీత్ సింగ్(0)ను గోల్డెన్ డక్‌గా పెవిలియన్ చేర్చాడు. చివర్లో దూకుడుగా ఆడిన శుభమ్ రంజన్‌ను ఆఖరి బంతికి సిరాజ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చి భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# పోరాడి ఓడిన నెదర్లాండ్స్..

## ఉత్కంఠ పోరులో పాక్ విజయం !

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా కొలంబోలో నెదర్లాండ్స్‌తో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి మరో మూడు బంతులు మిగిలి ఉండగానే ఛేదించేసింది. చివరి రెండో ఓవర్లో 29 పరుగుల చేయాల్సి ఉండగా.. ఫహీమ్ అష్రఫ్ (23; 3 సిక్సులు, 2 ఫోర్లు) అద్భుతంగా బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించాడు.



దాదాపు మ్యాచ్ చేజారిపోయిందని అనుకున్న సమయంలో ఫహీమ్ జట్టును కాపాడాడు. ఓపెనర్లు ఫర్హాన్ (47; 2 సిక్సులు, 4 ఫోర్లు), సెయిమ్ ఆయూబ్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. అలీ అఘా (12), బాబర్ ఆజమ్ (15), ఉస్మాన్ ఖాన్ (0), షదాబ్ ఖాన్ (8), మహమ్మద్ నవాజ్ (6).. ఇలా బ్యాటింగ్ లైనప్ అంతా పెవీలియన్ కు క్యూ కట్టారు. కానీ చివర్లో ఫహీమ్ చెలరేగడంతో పాక్ లక్ష్యాన్ని ఫినిష్ చేసింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, మీకరిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. వాన్ డెన్ మర్వే, వాన్ బీక్, కెలీ క్లైయిన్ చెరో వికెట్ పడగొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 147 పరుగులకే కుప్పకూల్చారు. పవర్ ప్లే ముగిసేసరికి డచ్ జట్టు 50/2 స్కోరుతో ఇన్నింగ్స్ ధాటిగానే ఆరంభించింది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37), బాస్ డి లీడ్ (30) బాధ్యతగా ఆడి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించారు. 12.1 ఓవర్లలో ఆ జట్టు 100 పరుగుల మైలురాయిని దాటింది. అయితే ఆ తర్వాత పాక్ బౌలర్లు పట్టు బిగించారు. సల్మాన్ మిర్జా 24 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. సైమ్ అయూబ్, మహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. ముఖ్యంగా చివరి ఓవర్లలో డచ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. 105/3 స్థితి నుంచి ఆ జట్టు ఒక్కసారిగా తడబడి 129/7 స్కోరుకు పడిపోయింది. చివరకు 19.5 ఓవర్లలో 147 పరుగులకు నెదర్లాండ్స్ ఆలౌట్ అయ్యింది.

# స్కాట్లాండ్‌పై వెస్టిండీస్ విజయం

కోల్‌కతాలో జరిగిన టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై 35 పరుగుల తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ ఆటలో తడబడి 147 (18.5 ఓవర్లు) పరుగులకే ఆలౌటైంది. ఈడెన్



గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ పోరులో వెస్టిండీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్‌లో షిమ్రాన్ హెట్మెయర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, అనంతరం బౌలింగ్‌లో రోమారియో షెపర్డ్ హ్యాట్రిక్‌తో స్కాట్లాండ్‌ను కుప్పకూల్చాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 36 బంతుల్లో 64 పరుగులతో (6 సిక్సర్లు, 2 ఫోర్లు) విరుచుకుపడగా, బ్రాండన్ కింగ్ (35), షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ (26) కీలక పరుగులు జోడించారు. ముఖ్యంగా హెట్మెయర్ కేవలం 22 బంతుల్లోనే అర్ధశతకం బాది, టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ తరపున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డును నెలకొల్పాడు.



# జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ బంపర్ ప్రమోషన్!

భారత మహిళా క్రికెటర్లకు బీసీసీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2026 సీజన్‌కు సంబంధించి కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసింది. ఈసారి కాంట్రాక్ట్ పొందే ఆటగాళ్ల సంఖ్యను 16 నుంచి 21కి పెంచుతూ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా యువ సంచలనం జెమిమా రోడ్రిగ్స్ దశ తిరిగింది. ఆమె ప్రదర్శనకు మెచ్చిన బీసీసీఐ, జెమిమాను ఏ-గ్రేడ్‌లోకి ప్రమోట్ చేస్తూ జీతాన్ని భారీగా పెంచింది. భారత బ్యాటింగ్ వెన్నెముక జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ ఈసారి పెద్ద పీట వేసింది. గతంలో గ్రేడ్-బీ లో ఉన్న ఆమెను, ఇప్పుడు గ్రేడ్-ఏ కి ప్రమోట్ చేసింది. దీంతో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మలతో పాటు జెమిమా కూడా ఏడాదికి రూ.50 లక్షల పారితోషికాన్ని అందుకోనుంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న జెమిమాకు ఇది తగిన గుర్తింపు అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు గ్రేడ్-బీ లో షెఫాలీ వర్మ, రిచా ఘోష్‌లతో పాటు స్నేహ్ రాణా ప్రమోషన్ పొంది చోటు సంపాదించుకున్నారు. వీరికి ఏడాదికి రూ.30 లక్షలు లభిస్తాయి. ఈ ఏడాది కాంట్రాక్ట్ జాబితాలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఏడుగురు కొత్త ఆటగాళ్లకు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కింది. ప్రతికా రావల్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, కాశీ గౌతమ్ వంటి యువ ఆటగాళ్లు గ్రేడ్-సీ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ గ్రేడ్‌లో ఉన్న 13 మంది ప్లేయర్లకు ఏడాదికి రూ.10 లక్షల చొప్పున బోర్డు చెల్లిస్తుంది. అయితే సీనియర్ ప్లేయర్ పూజా వస్త్రాకర్, యువ సంచలనం శ్రేయాంక పాటిల్ మాత్రం తమ కాంట్రాక్టులను కోల్పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గాయాల కారణంగా దూరమైన హర్లీన్ డియోల్ మళ్ళీ జాబితాలోకి రావడం విశేషం. కాంట్రాక్ట్ మనీతో పాటు మ్యాచ్ ఫీజులను కూడా బీసీసీఐ పటిష్టంగా అమలు చేస్తోంది. మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజులు ఇస్తున్న సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్ ఆడితే రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌లకు రూ.3 లక్షల చొప్పున ఒక్కో మ్యాచ్‌కు లభిస్తాయి. ఐపీఎల్ వల్ల ఇప్పటికే ఆర్థికంగా బలోపేతమైన మహిళా క్రికెటర్లకు, ఈ కొత్త కాంట్రాక్టులు మరింత ఊతాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# యువ భారత్‌పై భారీ నజరానా

2026 అండర్ 19 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచిన యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. టోర్నీ విజేత టీమ్ఇండియాకు రూ. 7.5 కోట్ల భారీ ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ టోర్నీలో యువ భారత్ అద్భుతంగా ఆడిందని, ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్‌గా నిలవడం గొప్ప విషయమని సైకియా అభినందించారు. 'ఈరోజు ఛాంపియన్‌గా నిలిచిన అండర్ 19 జట్టును చూసి బీసీసీఐ మాత్రమే కాదు, యావత్ దేశం గర్వంగా ఉంది. మన కుర్రాళ్లు ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను మట్టికరిపించడం, టోర్నీ ఆసాంతం ఓటమే లేకుండా టైటిల్ నెగ్గడం నిజంగా మనందరికీ గర్వకారణం. ఈ సందర్భంగా యువ జట్టుకు ప్రోత్సాహకంగా బీసీసీఐ నుంచి రూ. 7.5 కోట్ల భారీ ప్రైజ్‌మనీ అందించాలని నిర్ణయించాం' అని సైకియా మీడియాతో వెల్లడించారు. అంతకుముందు అండర్ 19 నెగ్గిన టీమ్ఇండియాపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'క్రికెట్‌తో భారత ప్రతిభ ప్రకాశిస్తోంది. వరల్డ్‌కప్ నెగ్గిన అండర్ 19 జట్టు పట్ల గర్వంగా ఉంది. మన యువ జట్టు టోర్నమెంట్ ఆసాంతం అద్భుతంగా ఆడి, అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఈ విజయం చాలా మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. కాగా, జింబాబ్వే హజారే క్లబ్ వేదికగా శుక్రవారం ఇంగ్లాండ్‌తో జరిగిన హై- వోల్టేజ్ ఫైనల్‌లో భారత్ 100 పరుగులు భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ (175 పరుగులు, 80 బంతుల్లో: 15x4, 15x6) భారీ శతకంతో అదరగొట్టాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (51 బంతుల్లో 53 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, అభిజ్ఞాన్ కుందు (40 పరుగులు, 31 బంతుల్లో) చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3, మోర్గాన్ 2, అలెక్స్ గ్రీన్ 2, మానీ ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో ఇంగ్లాండ్ 40.2 ఓవర్లో 311 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్ కాలెబ్ ఫాల్క్‌నర్ (115 పరుగులు) సెంచరీ వృథా అయ్యింది. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్, కనిష్క్ చౌహాన్ కీలక వికెట్లు తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించారు. ఆర్ఎస్ అంబరీష్, కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టారు. అండర్-19 ప్రపంచ కప్‌లో ఛాంపియన్ నిలవడం భారత్‌కు ఇది ఆరోసారి. ఈ టోర్నీని అత్యధిక సార్లు



నెగ్గిన జట్టుగానూ భారత్ టాప్‌లో ఉంది. 2000 సంవత్సరంలో టీమ్ఇండియా తొలిసారి అండర్ 19 విజేతగా నిలిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీ నాయకత్వంలో 2008, ఉన్ముక్త్ చంద్ కెప్టెన్సీలో 2012, పృథ్వీ షా సారథ్యంలో 2018లో టైటిల్ నెగ్గింది. ఆ తర్వాత 2022లో యశ్ ధుల్ కెప్టెన్సీలో బరిలో దిగిన భారత్ విజేతగా నిలిచింది. ఇప్పుడు ఆయుశ్ కూడా ఈ ఎలైట్ లిస్ట్‌లో చేరిపోయాడు.

# మాస్ కా దాస్ విశ్వక్ సేన్, దర్శకుడు కె.వి. అనుదీప్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'ఫంకీ' చిత్ర ట్రైలర్ విడుదల

## 'ఫంకీ' ట్రైలర్ తో నవ్వుల మోత మోగించిన విశ్వక్ సేన్ – కె.వి. అనుదీప్




వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగు పెట్టనున్న 'ఫంకీ' చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు, 'ధీరే ధీరే', 'రట్టాట టాప్' పాటలకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్ లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. 'ఫంకీ' ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. కె.వి. అనుదీప్ శైలి కామెడీతో నవ్వులు పూయించింది. ప్రతి ఫ్రేమ్‌లో వినోదం ఉట్టిపడేలా రూపొందించిన ఈ ట్రైలర్, థియేటర్లలో నవ్వుల తుఫాన్ చూడబోతున్నామనే హామీ ఇచ్చింది. విశ్వక్ సేన్, కయాదు లోహర్ కలిసి తెరపై చురుకుగా, ఆకర్షణీయంగా కనిపిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరి.. చిత్రానికి కొత్త ఉత్సాహాన్ని, మరింత అందాన్ని జోడించింది. ప్రధాన తారాగణంతో పాటు ఇతర పాత్రలు కూడా నవ్వులు పూయిస్తూ 'ఫంకీ'ని పూర్తి స్థాయి వినోద భరిత చిత్రంగా మలిచాయి. మొత్తానికి ట్రైలర్ తో 'ఫంకీ' సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. "మీ అందరినీ కలిసి దాదాపు సంవత్సరం అవుతుంది. ఒక మంచి సినిమా అందించాలనే ఉద్దేశంతోనే ఈ విరామం తీసుకోవడం జరిగింది. ఫంకీ సినిమా రెండు గంటల పది నిమిషాల పాటు మిమ్మల్ని నవ్విస్తూనే ఉంటుంది. ఫోన్ పెట్టుకోవాలనే ఆలోచనే రాదు. ప్రతి సన్నివేశం చూస్తూ నవ్వుకుంటారు. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్ కి రండి. కడుపుబ్బా నవ్వుకుంటారు. ఫిబ్రవరి 13న థియేటర్లలో కలుద్దాం." అన్నారు. కథానాయిక కయాదు లోహర్ మాట్లాడుతూ.. "మీరు మాపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. ట్రైలర్ చూశారు కదా ఎంత కామెడీగా ఉందో. సినిమా దీనికి వంద రెట్లు ఉంటుంది. అనుదీప్ గారి ట్రేడ్ మార్క్ కామెడీ చూస్తారు. నాకు ఈ అవకాశమిచ్చిన నాగవంశీ గారికి ధన్యవాదాలు. ఫిబ్రవరి 13న విడుదలవుతున్న మా ఫంకీ సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను." అన్నారు. దర్శకుడు అనుదీప్ కె.వి. మాట్లాడుతూ.."ట్రైలర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. ఫిబ్రవరి 13న థియేటర్ కి రండి. ఫంకీ సినిమా మీ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుంది." అన్నారు. సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.."ట్రైలర్ మీ అందరికీ నచ్చింది కదా. పంచ్ లు బాగా పేలాయి కదా. సినిమా అంతా ఇలాగే ఉంటుంది. ప్రతి సన్నివేశం మిమ్మల్ని నవ్విస్తుంది. కామెడీ కోసం థియేటర్ కి రండి. దర్శకుడు అనుదీప్ మిమ్మల్ని అసలు నిరాశపరిచాడు. జాతిరత్నాలుతో ఎలా ఆకట్టుకున్నాడో ఫంకీతో కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటాడు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఫంకీ సినిమా ఖచ్చితంగా నవ్విస్తుంది." అన్నారు. స్వచ్ఛమైన హాస్యానికి పర్యాయపదంగా నిలిచిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'జాతిరత్నాలు'ను అందించిన దర్శకుడు కె.వి. అనుదీప్, తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు వినోదంతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమవుతున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలవనుంది. కాలు కదిపే పాటలతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'ధీరే ధీరే', 'రట్టాటటాప్' పాటలతో ఆ విషయాన్ని రుజువు చేశారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారీతనానికి, విజయవంతమైన చిత్రాలకు పేరుగాంచిన నిర్మాణ సంస్థల నుంచి వస్తున్న సినిమా కావడంతో 'ఫంకీ'పై సహజంగానే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా 'ఫంకీ' చిత్రం ప్రేక్షకులకు నవ్వుల విందుని అందిస్తుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది. విభిన్న పాత్రలు, విశ్వక్ సేన్–కయాదు లోహర్ సరికొత్త జోడి, ఉత్సాహభరితమైన సంగీతం, కడుపుబ్బా నవ్వించే హాస్యానికి పేరుగాంచిన దర్శకుడు వంటి అంశాలన్నీ తోడై 'ఫంకీ' చిత్రం వెండితెరపై అపరిమిత వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగుపెడుతున్న 'ఫంకీ' చిత్రం, ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాల విందుని అందించనుంది.



# పాన్ ఇండియా మూవీ 'నాగబంధం' నుంచి అబ్దాలిగా ఫైటర్ ఫేమ్ రిషబ్ సాహ్నీ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

విరాట్ కర్ణ హీగా అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'నాగబంధం' ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నెల15న మహా శివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. దీనికి ముందు, ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేశారు బాలీవుడ్ 'ఫైటర్'లో తన అద్భుతమైన ప్రజెన్స్ తో ఆకట్టుకున్న రిషబ్ సాహ్నీ నాగబంధంలో ఆఫ్ఘన్ సుల్తాన్ అబ్దాలి పాత్రను పోషించాడు. 1750లో బ్యాక్ డ్రాప్ లోని ఈ చిత్రంలో భారత్‌లో అబ్దాలీ చేసిన దండయాత్రలు, దేవాలయాల దోపిడీ, అపార సంపద కోసం అతడు చేసిన క్రూర ప్రయత్నాలను చూపించబోతున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ పవర్ ఫుల్ గా వుంది. మంచుతో కప్పబడిన యుద్ధభూమిలో తుఫాన్ వాతావరణం మధ్య, భారీ రక్తంతో మచ్చలపడ్డ గొడ్డలిని చేతబట్టి యుద్ధానికి దూసుకెళ్తున్న అబ్దాలీగా రిషభ్ కనిపిస్తారు. అతని వెనుక భారీ సైన్యం, గాలికి చీలిపోతున్న ఆకుపచ్చ యుద్ధ జెండాలు, విలువిద్యకులు, యోధులు, యుద్ధ ఏనుగులు మొత్తంగా ఒక హై-వోల్టేజ్ వార్ కాన్వాస్‌ను సృష్టించాయి. చుట్టూ మెరుస్తున్న కళ్లతో ఉన్న తోడేళ్ల గుంపు అతని చుట్టూ చేరడం పాత్రలోని క్రూరత్వాన్ని మరింత పెంచుతోంది. 'నాగబంధం'లో అబ్దాలీని ఆశ, క్రూరత్వంతో నడిచే వ్యక్తిగా కనిపించనున్నారు. హిమాలయాల్లో దాగి ఉన్న మిథికల్ నాగబంధాన్ని స్వాధీనం చేసుకోవడానికి, బ్రాహ్మణులు, పిల్లలు సహా ఎందరి ప్రాణాలనైనా బలి చేయడానికి వెనుకాడని వ్యక్తిగా ఈ పాత్ర ఉండబోతోంది. చరిత్రలో అతడు అత్యంత నిర్దయుడిగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి కావడం విశేషం. రిషభ్ నటనపై దర్శకుడు అభిషేక్ నామా ప్రశంసలు కురిపించారు. "రిషభ్ చేసిన నటన చూస్తే, అబ్దాలీనే తెరపై జీవించినట్టుగా అనిపిస్తుంది. ఈ క్లిష్టమైన పాత్రలో అతడు అద్భుతంగా నటించారు" "అబ్దాలీ లాంటి సవాలుతో కూడిన పాత్రను పోషించడం గౌరవంగా భావిస్తున్నాను. ఆ పాత్ర, అతని లక్ష్యాలను కథకు న్యాయం చేస్తూ చూపించేందుకు ప్రయత్నించాను" అని రిషభ్ అన్నారు నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తుండగా, జగపతి బాబు, జయప్రకాష్, మురళి శర్మ, బి.ఎస్. అవినాష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ, ఆర్‌సి ప్రణవ్ ఎడిటింగ్, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్న ఈ విజువల్ వండర్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడానికి సిద్ధంగా ఉంది.



# యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సీతా పయనం' ట్రైలర్ రిలీజ్..

## ఫిబ్రవరి 14న చిత్రం నాలుగు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా బారి ఎత్తున విడుదల

మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రాబోతోన్న కొత్త చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ట్రైలర్ అందరినీ ఎమోషనల్‌గా టచ్ చేస్తోంది. 'అతను లిఫ్ట్ అడిగితే ఓకే అన్నాను.. ఇప్పుడు అతను నా పక్కనే కూర్చున్నాడు' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. బ్యూటీఫుల్ విజువల్స్, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ ఆడియెన్స్‌ను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. కారులో హీరో, హీరోయిన్లు చేసే ప్రయాణం.. వారిద్దరి మధ్య వచ్చే సీన్లు చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాయి. ఇక యాక్షన్ కింగ్ అర్జున్ పవర్ ఫుల్ ఎంట్రీ అదిరిపోయింది. యాక్షన్ సీక్వెన్స్ ఈ చిత్రంలో మెయిన్ అస్సెట్‌గా నిలిచేట్టున్నాయి. ఈ ట్రైలర్‌లో యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా చేసిన పోరాట సన్నివేశాలు మరింత అట్రాక్షన్‌గా నిలిచాయి. మాస్ యాక్షన్, లవ్ స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్ని రకాల అంశాల్ని ఈ ట్రైలర్‌లో జోడించారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని 'సీతా పయనం' ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ చిత్రానికి జి బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాయగా అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందించారు. చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ అందించారు. ఈ సినిమాను ఫిబ్రవరి 14న తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు.

# అమరావతికి ఆహ్వానం సినిమా నుండి దుం దుం డియ్యాల పాట విడుదల

## లుంబిని పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సాంగ్ రిలీజ్ చేసిన చిత్ర యూనిట్

శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన సినిమా "అమరావతికి ఆహ్వానం". ఈ మూవీలో సీనియర్ నటులు అశోక్ కుమార్, భద్రమ్, జెమిని సురేష్, నాగేంద్ర ప్రసాద్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డైరెక్టర్ జీవీకే ఈ మూవీని తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి గారి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేవిఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ సినిమాను నిర్మించారు. "అమరావతికి ఆహ్వానం" సినిమా ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మూవీ నుండి సెలబ్రేషన్ సాంగ్ దుం దుం డియ్యాల సాంగ్‌ను హైదరాబాద్ లుంబినీ పార్క్‌లోని బోట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. జెమినీ సురేష్ మాట్లాడుతూ – "అమరావతికి ఆహ్వానం మూవీలో ఫస్ట్ టైమ్ ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమాలో ఒక పిచ్చివాడి పాత్రలో నేను కనిపిస్తాను..ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటూనే చివరిలో ఒక మంచి ఫీల్‌గుడ్ ఎమోషన్ ఉంటుంది. తప్పకుండా ఆడియన్స్ నా క్యారెక్టర్ ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తారు`` అన్నారు. డిఒపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ – ప్రేమకథ ాచితమ్ తర్వాత నేను చేస్తోన్న హారర్ మూవీ..దర్శకుడు జీవీకే మంచి విజన్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. తప్పకుండా ఆయనకు ఈ సినిమా ద్వారా పెద్ద హిట్ రావాలని కోరుకుంటున్నాను అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ పద్మనాబ్ భరద్వాజ్ మాట్లాడుతూ – ఈ సినిమాలో



'దుం దుం డియ్యాల సాంగ్ ఒక సెలబ్రేషన్ మోడ్‌లో వచ్చే పాట...లిరిసిస్ట్ ఉమా వంగూరి గారు యూఎస్ లో ఉంటారు. సిచ్యువేషన్ వివరించగానే అద్భుతమైన లిరిక్స్ రాసి పంపారు..మ్యూజిక్ కూడా బాగా కుదిరింది.. తప్పకుండా ఈ పాట ఒక మంచి సెలబ్రేషన్ సాంగ్‌గా వైరల్ అవుతుంది' అన్నారు. నటుడు శివ హరీష్ మాట్లాడుతూ – `` ఈ సినిమాలో దర్శకుడు జీవీకేగారు నాకు మంచి పాత్ర ఇచ్చారు..అన్ని ఎమోషన్స్ ఉన్న క్యారెక్టర్..సుప్రితతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది..ఈ ఫిబ్రవరి 13న అందరూ థియేటర్స్‌లో సినిమా చూసి ఎంజాయ్ చేయండి`` అన్నారు. హీరోయిన్ ఎస్తేర్ మాట్లాడుతూ – దర్శకుడు జీవీకే గారు ఈ సినిమా స్క్రిప్ట్ నరేట్ చేసినప్పుడే ఆయనకు సినిమా మీద ఉన్న ప్యాషన్ తెలిసింది..అమరావతికి ఆహ్వానం అనేది మంచి టైటిల్..సినిమా కూడా చాలా బాగా వచ్చింది. ధన్య, సుప్రితతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. మా ముగ్గురి పాత్రలకి ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు కథ రాశారు..పద్మనాబ్ భరద్వాజ్ గారు మంచి పాట కంపోజ్ చేశారు..ఈ సినిమాలో చాలా కాలం తర్వాత నేను డ్యాన్స్ చేయడం జరిగింది...తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాం అన్నారు. హీరోయిన్ సుప్రిత మాట్లాడుతూ – ఈ సినిమాలో దయ్యాలు లేవు అని చెప్పే యూట్యూబర్ పాత్రలో నేను కనిపిస్తాను..నా క్యారెక్టర్ కి చివరిలో మంచి సర్‌ప్రైజ్ ఉంటుంది. ఎస్తర్‌గారు, ధన్య గారితో యాక్ట్ చేయడం హ్యాపీ. డిఒపి ప్రభాకర్ రెడ్డిగారు నన్ను చాలా అందంగా చూపించారు. దర్శకుడు జీవీకే గారికి ఈ సినిమా ద్వారా మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. శివ కంఠంనేని గారు సెట్‌లో చాలా జోవియల్‌గా ఉంటారు. టీమ్ అందరూ చాలా బాగా సపోర్ట్ చేశారు. ఫిబ్రవరి 13న ఈ సినిమాను థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.` డైరెక్టర్ జీవీకే మాట్లాడుతూ – అమరావతికి ఆహ్వానం..ఈ జర్నీ మా టీమ్ అందరికీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అనుకున్న బడ్జెట్ లో పక్కాగా ప్లాన్ చేసుకున్న షెడ్యూల్స్ ప్రకారం ఆర్గనైజ్డ్‌గా ఈ సినిమా చేశాం..ఈ మూవీలో నటించిన ప్రతి ఒక్కరూ ఎంతో సపోర్ట్ చేశారు. ముఖ్యంగా శివ కంఠంనేని గారు సినిమా కోసం ఏది అవసరం అయితే అది అన్నీ సమకూర్చారు..ఇప్పుడు రిలీజ్, ప్రమోషన్స్ విషయంలోనూ భారీగా ప్లాన్స్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో వచ్చిన కంటెంట్ బేస్డ్ సినిమాలు అన్నీ ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి..ఆ కోవలోనే మా అమరావతికి ఆహ్వానం సినిమా కూడా ప్రేక్షకులకి తప్పకుండా నచ్చుతుంది అన్నారు. హీరో శివ కంఠమనేని మాట్లాడుతూ – `` అమరావతికి ఆహ్వానం మా లైట్ హౌస్ బేనర్‌లో వస్తోన్న ఆరవ చిత్రం..దర్శకుడు జీవీకె చెప్పిన బడ్జెట్‌లో సినిమా కంప్లీట్ చేశారు. ఇటీవల చిరంజీవి గారు చెప్పినట్లు అనుకున్న బడ్జెట్ లో, ఇన్ టైమ్‌లో సినిమా కంప్లీట్ చేసి సగం సక్సెస్ అయ్యాం...ఫిబ్రవరి 13న మీ ముందుకు వస్తున్నాం..తప్పకుండా మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం..ఎస్తర్, ధన్య, సుప్రిత ఈ ముగ్గురి క్యారెక్టర్స్‌కి మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. ముగ్గురు కలిసి మిమ్మల్ని థియేటర్స్‌లో భయపెడతారు. అశోక్ కుమార్ గారు, జెమిని సురేష్, భద్రమ్ ఇలా మంచి ప్యాడింగ్ ఉంది. ఫిబ్రవరి 13న తప్పకుండా ఈ సినిమాను థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి`` అన్నారు.

# సెన్సార్ పూర్తి చేసుకున్న సునీల్ కుమార్ రెడ్డి " కాక్రోచ్ "

సమాజం చీత్కరించుకొనే మురికి మనుషుల మధ్య నడిచే అందమైన ప్రేమ కథ "కాక్రోచ్". అడ్డరోడ్ లో పడుపు వృత్తి చేసుకొనే వేశ్యకి , ఒక కిరాయి హంతకుడికి మధ్య సాగే స్వచ్ఛమైన స్నేహం "కాక్రోచ్". భ్రష్టు పట్టిన అవినీతి సమాజపు చీకటి ని మీకు పరిచయం చేసే చిక్కటి చిత్రం "కాక్రోచ్." కాక్రోచ్ ని చంపితే చప్పట్లు కొడుతూ, సీతాకోక చిలుకలపై కవితలు రాసే ద్వంద విలువల మనస్తత్వాలని ప్రశ్నించే పాత్రలతో దర్శకుడు పి.సునీల్ కుమార్ రెడ్డి , శ్రీ లక్ష్మి పిక్చర్స్ బ్యానర్ పై బి. బాపిరాజు నిర్మాతగా వ్యవహరించిన చిత్రం "కాక్రోచ్ " సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. చిత్రానికి సెన్సార్ బోర్డు "ఏ "సర్టిఫికెట్ మంజూరు చేసింది. సున్నిత మనస్కులు మరియు పిల్లలు ఈ చిత్రానికి దూరం గా ఉండాలని దర్శక నిర్మాతలు సవినయంగా పత్రికాముఖంగా గా కోరుకుంటున్నారు. చిత్రాన్ని మార్చి మొదటి వారం లో విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నట్టు వారు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ చిత్రం లో ఉన్న హింసాత్మక పోరాటాలను సహజం గా చూపించడానికి రియల్ ఫైటర్స్ ని నటులు గా ఎన్నుకోవడం జరిగింది. అభిలాష్ సుంకర , ప్రేమసన్ , నవీన్ లు నిజజీవిత ఆధారిత కిరాయి హంతకులుగా నటించగా, సొంతవూరు చిత్రం లో ఉత్తమ నటి అవార్డు గ్రహీత "తీర్థ " ఒక ముఖ్య పాత్ర పోషించగా , మీనాక్షి రామన్ , బుగత, అంజి, ప్రదీప్. సముద్రం వెంకటేష్ , మల్లిక, ఎఫ్ ఎమ్ బాబాయ్, రాజు, బాలాజీ , ఎల్ బీ రమణ ఆర్ కే సింగ్. పూజా , పొట్టి మూర్తి , ప్రసాద్ , రేలారే రఘు బృందం , జానీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756